తీన్మార్
తెలుగు దినపత్రిక

## చరిత్ర పాఠాల తొలగింపు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థ లక్ష్యం. కాని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం (ఎన్ఇపి) జాతి లక్ష్యాలకు, రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా నిర్ణయాలు చేస్తున్నది. రాష్ట్రంలో ఇప్పటికే క్లస్టరైజేషన్, డిజిటలైజేషన్, విలీన ప్రక్రియలు, వృత్తి విద్యా కోర్సులలో ఎన్ఇపి అమలు వలన ఎటువంటి దుష్పరిణామాలను చవిచూస్తున్నామో అనుభవాలు రుజువు చేస్తున్నాయి. ఇదిలావుండగా సిలబస్‌లో, పాఠ్యాంశాలలో కూడా కేంద్రం జోక్యం పెరుగుతున్నది. తాజాగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పన్నెండవ తరగతి పాఠ్యపుస్తకాలలో చరిత్రకు సంబంధించిన చాప్టర్లను తొలగించారు. సరిగ్గా కోవిడ్ విపత్తు సమయంలో, వ్యవస్థలేవీ పని చేయలేని విపత్కాల పరిస్థితులతో కేంద్ర ప్రభుత్వం ఎన్ఇపి అమలుకు పూనుకుంది. విద్యా సంస్థలు కోల్పోయిన పనిదినాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులపై భారం తగ్గించాలని 30 శాతం సిలబస్‌ను తగ్గించాలని ఎన్‌సిఇఆర్‌టి కూడా సూచించింది. 'వేటిని తొలగించాలి? ఎవరి అభిప్రాయాలు తీసుకోవాలనే ప్రక్రియగాని, పారదర్శకతగాని లేదు. 2021 లోని సిలబస్‌ను తగ్గించేటపుడు విద్యార్థులపై భారాన్ని తగ్గించే విధంగా లేదు. పాలకుల భావజాల వ్యాప్తికి అడ్డం కిగా వున్న పాఠ్యాంశాలను తొలగించారు. కోవిడ్ విపత్తును అవకాశంగా మలుచుకుని, వారి ఎజెండా అమలుకు పూనుకున్నది. ఎన్ఇపి ముసాయిదాను విడుదల చేసినపుడు అది అమలైతే ఎటువంటి ప్రమాదాలు వస్తాయని ఊహించామో అవి నేడు విద్యారంగంలో జరిగిపోతున్నాయి. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, హక్కులు, పౌరసత్వం, ఉద్యమాలు, జాతీయవాదం, ప్రాంతీయ అవసరాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వాలు, ఆహార భద్రత, పర్యావరణం, పంచవర్ష ప్రణాళికలు, ఇతర దేశాలతో సంబంధాలు, అలీన విధానం, పర్యావరణం, సహజ వనరులు, భిన్నత్వంలో ఏకత్వం వంటి అంశాలకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించారు. ఇవన్నీ మనదేశ చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన అంశాలు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు, రాజ్యాంగ లక్ష్యాల సాధన, దేశ చరిత్రను పూర్తిగా కనుమరుగు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ కాలంలో పాలకుల వైఫల్యాలకు సంబంధించిన ప్రపంచీకరణ విధానాలు, లింగ వివక్ష, పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి వంటివి తొలగించారు. ఎన్ఇపి అమలు నేపథ్యంలో ఎన్‌సిఇఆర్‌టి రూపొందించిన కొత్త పుస్తకాలలో మహాత్మా గాంధీకి సంబంధించిన పలు పాఠ్యాంశాలను తొలగించారు. ప్రధానంగా తొలగించిన అంశాలివి. 1. థీమ్స్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ పార్ట్-2 (16వ, 17వ శతాబ్దాలకు సంబంధించినది) 2. పదకొండవ తరగతిలో సెంట్రల్ ఇస్లామిక్ ల్యాండ్స్, సంస్కృతుల ఘర్షణ 3. పన్నెండవ తరగతి పౌరశాస్త్రంలో స్వాతంత్ర్యం నుండి భారత రాజకీయాలలో ప్రసిద్ధ ఉద్యమాల వరకు 4. పన్నెండవ తరగతి పొలిటికల్ సైన్స్ పాఠ్యపుస్తకం నుంచి గాంధీజీ హత్యానంతరం ఆర్ఎస్ఎస్ పై విధించిన నిషేధానికి సంబంధించిన కొన్ని పేరాలనూ, అలాగే హిందూ-ముస్లిం ఐక్యతకు గాంధీ చేపట్టిన కృషికి సంబంధించిన కొన్ని పేరాలను కూడా తొలగించారు. 5. గతేడాది కర్ణాటక పాఠ్యపుస్తకాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ పాఠ్యాంశాన్ని తొలగించారు. 6. సంఘసంస్కర్తలు పెరియార్, నారాయణ గురు, బసవడు వంటి ప్రముఖుల పాఠాలను తొలగించారు. 7. పాఠ్యాంశాలే కాదు. సిబిఎస్ఇ సిలబస్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలలో 'గుజరాత్‌లో ముస్లింలపై దాడులు ఎవరు చేశారు?' వంటి ప్రశ్నలు దేనికి సంకేతాలు? జాతీయోద్యమ కాలంలో లౌకిక, ప్రజాస్వామ్యం, సార్వత్రిక విద్యకు డిమాండ్ పెరిగింది. కులమతాలకు అతీతంగా జాతిని ఐక్యం చేసే విద్యను కోరుకున్నారు. సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా సంఘ సంస్కరణల ఉద్యమాలు ప్రారంభం అయ్యాయి. ఈ ఉద్యమాలు సామాజిక మార్పులకు దారితీశాయి. ఈ క్రమంలో ప్రగతిశీల శక్తు లు, సంఘాలు, వ్యక్తులు, సంస్కర్తలు ఏకమై బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడిన మన దేశ చరిత్ర మన బాలలకు, భావి పౌరులకు అవసరం లేదా? ప్రాణాలకు వెరవకుండా భగత్‌సింగ్ చేసిన అద్భుతమైన పోరాటం, త్యాగం దేశ ప్రజలను కదిలించింది. క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ ఉద్యమం వంటివి లక్షోపలక్షలుగా యువతను, లాయర్లను, ప్రజలను, విద్యార్థులను జాతీయోద్యమం లోకి ఆకర్షించాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశవిభజనకు కుట్ర పన్నిన ఆర్ఎస్ఎస్ లాంటి మత సంస్థల చర్యలను అంగీకరించని గాంధీజీ మత సామరస్యం కోసం హిందూ-ముస్లిం భాయిభాయి అంటూ విస్తృతంగా పర్యటించాడు. ఇవి నచ్చని హిందూత్వ శక్తులకు ప్రతినిధి అయిన గాడ్సే.. .మహాత్ముడిని హత్య చేశాడు. మత రాజ్యం కోసం అవసరమైన ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయీకరణలో భాగంగా ఉద్దేశ పూర్వకంగానే ఎన్ఇపి ద్వారా గాంధీజీకి సంబంధించిన చరిత్ర ఘట్టాలను తొలగిస్తున్నది. ఎన్ఇపి అమలు కాకముందు పరిస్థితికి, అమలవుతున్న తరువాత పరిస్థితికి స్పష్టమైన తేడా కనిపిస్తుంది. నేడు కేంద్రం లోని పాలకుల విధానాలకు అనుగుణంగా ప్రజలందరికీ ఒకే భావజాలాన్ని గరిపే ప్రయత్నంలో భాగంగా ఎన్ఇపి లో కొన్నిటిని చొప్పించారు. విద్య చోదకశక్తి గనుక తొలుత విద్యారంగాన్ని ప్రభావితం చేసే అనేక చర్యలు చేపట్టారు. విభిన్న జాతులు, మతాలు, కులాలు, సంస్కృతులు గల ప్రజల ప్రయోజనాలను కాపాడే మన రాజ్యాంగానికి భిన్నంగా చర్యలు మొదలు పెట్టారు. ప్రధానంగా యూనివర్సిటీలలో మత సంస్థల జోక్యం పెరిగింది. ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి డైరక్టర్లను తొలగించారు. వారిస్థానంలో పాంచజన్య పత్రిక ఎడిటర్లను నియమించారు. భారతీయ పరిశోధన సంస్థ అధ్యక్షులుగా ఆర్ఎస్ఎస్ అధినేతలను నియమించారు. జెఎన్‌యు, బెనారస్, జైపూర్ యూనివర్సిటీలలో మత సంస్థలు అల్లర్లు సృష్టించాయి. ఈ విధంగా చూస్తే ఏక పరీక్షా విధానం, ఏక సిలబస్, సిబిఎస్ఎఫ్ సిలబస్‌లో చరిత్ర వక్రీకరణలు, సెమిస్టర్ విధానం, నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్‌లో మార్పులు వంటి వాటితో భారత విద్యారంగం ప్రమాదకరమైన పరిస్థితిలో పడింది.

## అంగరంగ వైభవంగా శ్రీ కంఠమహేశ్వర స్వామీ బోనాలు

**- పోతరాజు వేషాలు, ఆట పాటలతో ఊరేగింపు**
**- కొండ నడిపి మల్లయ్య ఇంటి నుండి గౌడ కులస్తుల ఆరాధ్య దైవంగా వీరబోనం**



రామన్నపేట, సెప్టెంబర్ 11(తీన్మార్ న్యూస్): మండలంలోని నిదానపల్లి గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని/బోనాల సందర్భంగా గౌడ కులస్తులైన శ్రీ కంఠమహేశ్వర స్వామికి బోనాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోతరాజు వేషాలు ఆటపాటలతో, కంఠమహేశ్వర స్వామికి బోనాలు ఊరేగించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవంగా కొలిచే వీర బోనం కొండ నడిపి మల్లయ్య ఇంటి నుండి తీసి ఊరేగింపు గా దేవుడికి సమర్పించడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, గౌడ సంఘం చైర్మన్ కొండ నడిపి శేఖర్ గౌడ్, మూస్తాద్ దార్ కొండ పెద్ద శంకరయ్య గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ కొండ నడిపి మల్లయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కొండ బుచ్చిబాబు గౌడ్, నాయకులు కొండ భీమయ్య గౌడ్, పోతగోని కిష్టయ్య గౌడ్, కొండ శేఖర్ గౌడ్, కట్టంగూరి ప్రసాద్ బాబు, కొండ సంతోష్ కుమార్, కొండ శ్రీనివాస్ గౌడ్, కొండ మల్లేశం



గౌడ్, కొండ గోపాల్ గౌడ్, బోడిగే రంగ య్య గౌడ్, పబ్బతి ఆంజనేయులు గౌడ్, కొండ వెంకటేశం గౌడ్, కొండ అశోక్ గౌడ్, గంగపురం అమరేందర్ గౌడ్, కొండ ప్రసాద్ గౌడ్, గంగపురం కాటం గౌడ్, కొండ మల్లికార్జున్ గౌడ్, వీరమల్ల బిక్షం గౌడ్, కొండ మల్లేశం గౌడ్, సుర్వి ఉప్పలయ్య గౌడ్, కొణతం నాగభూషణం గౌడ్, కొండ రవి గౌడ్,కొండ రాజేందర్ గౌడ్, కొండ కాటం గౌడ్,పోతగాని సురేష్ గౌడ్, కొండ మల్లయ్య గౌ డ్,వంగాల రవి గౌడ్, వంగాళ శివకుమార్ గౌడ్, గంగాపురం లక్ష్మయ్య గౌడ్, కొండ లింగయ్య గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, కట్టంగూరి పాండు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

**- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ రామ్ నరసయ్య**



ఆలేరు, సెప్టెంబర్ 11(తీన్మార్ న్యూస్): రానున్న శాసన మండలి ఎన్నికల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ రాంనర్సయ్య అన్నారు.
సోమవారం మండలంలోని శారాజిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ప్రభుత్వ విప్ ను ఈ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల పోరం జిల్లా కార్యదర్శి కంతి మహేందర్, బీఆర్ఎస్ నాయకులు సుంచు మహేందర్, పసుపుల సురేష్, తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు

**- ఊరేగింపు గా వెళ్లి బోనాలు సమర్పించిన గౌడ కులస్తులు**





చిట్యాల, సెప్టెంబర్ 11(తీన్మార్ న్యూస్): మండలంలోని నేరడ గ్రామంలో గౌడ కులస్తులు కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ అంగరంగ వైభవంగా వేడుకను నిర్వహించారు. మహిళలు, చిన్నారులు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించుకున్నారు. డప్పు దరువుతో యువత కేరింతలు కొడుతూ,ఆట పాటలతో డప్పు వాయిద్యాల నడుమ బోనాలు పండుగ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీతోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 11,12,13వ వార్డుల కాలనీవాసుల ఆధ్వర్యంలో బృందావన్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంకు ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మూడు వార్డుల అభివృద్ధి కోసం అండర్ డ్రాయినేజ్, సిసి రోడ్ల కొరకు 90లక్షల రూపాయలను ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కేటాయించారు.
కాలనీ వాసులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాలనీవాసులతో కలిసి ఏమ్మెల్యే మొక్కలు నాటారు. ఈయొక్క కార్యక్రమంలో మాజీ ఏమ్మెల్యే కొండిగారి రాములు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు మోహన్ నాయక్, పద్మామల్లేష్ యాదవ్, జెర్కొని బాల్ రాజ్, బిఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువ నాయకులు జెర్కొని రాజు, మాజీ కౌన్సిలర్లు ఆకుల సురేష్, శంఖర్ నాయక్, కాలనీ పెద్దలు వరికుప్ప యాదగిరి, 11వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు రాందాస్ 12వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు త్రిలోక్ కుమార్, బృదావన్ కాలనీ వెల్ఫర్ ఆసోషియన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సెక్రటరీ బాలరాం, జాయింట్ దాన్ పాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రాం రెడ్డి, ప్రదీప్ రెడ్డి, జెలందర్, బత్తుల శేఖర్, గోవర్ధన్ రెడ్డి, శ్రీశైలం, రాంరెడ్డి, ఆరవింద్, మల్లేష్, వెంకటేష్, రవి, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ గా మునుగోటి సత్తయ్య

చిట్యాల, సెప్టెంబర్ 11(తీన్మార్ న్యూస్): బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సర్ ఆదేశాల మేరకు బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ గా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన మునుగోటి సత్తయ్య ను నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ నియమించారు. అనంతరం మునుగోటి సత్తయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ ని అధికారం లోకి తీసుకువస్తాం అని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన మల్రెడ్డి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 11(తీన్మార్ న్యూస్): మహేశ్వరం నియోజ కవర్గం తుక్కుగూడలో ఈనెల 17వ తేదీన సాయంత్రం నిర్వహించే బారి బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అధి నాయకురాలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు విచ్చేయుచున్న సందర్భంగా సోమవారం రోజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మధు యాష్కీగౌడ్ తో కలిసి సభా స్థలి వద్ద జరుగుతున్నఏర్పాట్లను టిపిసిసి సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవ ర్గం నాయకులు మల్రెడ్డినిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ యొక్క కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల కమిటీ ఎన్నిక



ఆలేరు, సెప్టెంబర్ 11(తీన్మార్ న్యూస్): శ్రీకృష్ణ యాదవ సంఘం మండల కమిటీని సోమవారం ఆలేర్ పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్లో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శిరమైన వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా రాజబోయిన కొండల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గాజుల వెంకటేశ్ యాదవ్, ఉపాధ్యక్షులుగా గాజుల చంద్రయ్య, సొంటెం మహేష్, మధ్యబోయిన రాములు, ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి వీరస్వామి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల యువజన కమిటీ అధ్యక్షునిగా ప్రవీణ్



ఆలేరు,సెప్టెంబర్ 11(తీన్మార్ న్యూస్): శ్రీకృష్ణ యాదవ సంఘం మండల యువజన కమిటీని సోమవారం ఆలేర్ పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్‌హాల్లో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శిరమైన వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలోఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా సొంటెం ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దానబోయిన నాగరాజు,ఉపాధ్యక్షులుగా గంగుల చంద్రశేఖర్, గాజుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా చిరబోయిన నరేష్, సంయుక్త కార్యదర్శిగా జిట్ట మల్లేష్, కోశాధికారిగా సొంటెం మధు, ప్రచార కార్యదర్శిగా చిరబోయిన మధు లను ఎన్నుకున్నారు.

### కార్మిక, ప్రజా సమస్యలు పరిష్కరించాలి

గద్వాల: వివిధ వర్గాల ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎంవీ రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్ఏలకు గతంలో ఇచ్చిన హామీల ను అమలు చేయాలని, ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏల న్యాయమైన డిమాండ్లకు ఆమోదం తెలపాలని కోరారు. విద్యుత్ కార్మికుల సమస్య లపై చర్చకు అవకాశం లేకుండా బెదిరింపులకు పాల్పడి సమ్మె విరమణ ఒప్పందంపై సంతకాలు చేయించడం దుర్మార్గమన్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య విబేధాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు జరుగుతున్న ప్రయ త్నాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రిజర్వాయర్ల కింద ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి ఆర్అండ్ఆర్ కేంద్రాల్లో ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కమిటీ కార్యదర్శి వెంకటస్వామి, ఈదన్న, దేవదాసు, జి.రాజు, మద్దిలేటి, ఉప్పేరు నరసింహ పాల్గొన్నారు.

### ఓటరు తొలగింపు పకడ్బందీగా చేపట్టాలి

నారాయణపేట: గత ఏడాది ఎన్నికల ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్లను మరోసారి పరిశీలించాలని కలెక్టర్ శ్రీహర్ష సూచించారు.ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమై ఓటరు జాబితాలో ఒకే రకమైన ఫొటోలు, ఒకే ఓటరు వేరువేరు చోట్ల నమోదై ఉంటే, ఒకటి కంటే ఎక్కువ కల్గినవి, మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాల్లో నివాసమున్న వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తే వారి పేర్లను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పేర్ల తొలగింపులో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మరణించిన ఓటర్ల పేర్లు తొలగించేందుకు మరణ ధ్రువీకరణ పత్రం ఫారం 7ను పరిశీలించి పార్టీ నాయకులుకు అందించాలని సూచించారు. ఫారం 6 కొత్త ఓటర్ల నమోదుకై 6ఏ ఎన్ఆర్ఐ ఓటర్ల నమోదు కోసం, 7ని డిలిట్ చేసేందుకు, 8ని చేర్పులు, మార్పుల కోసం, పుట్టిన తేదీ నమోదు కోసం వినియోగించాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో రాంచందర్, తహసీల్దార్ దానయ్య, డీటీ మధుసూదన్ పాల్గొన్నారు.

### పోలీసులు సమయపాలన పాటించాలి

మక్తల్ : పోలీసులు సమయపాలన పాటించాలని డీఎస్పీ సత్యనారాయణ పేర్కొన్నారు.మక్తల్ పోలీస్ స్టేషన్‌తో పాటు మరికల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎస్‌హెచ్‌వో పోలీస్ స్టేషన్‌లో ప్రతీ రోజు ఉదయం 9 గంటలకు తీసుకునే రోల్‌ని, నిర్వహించే విధుల జనరల్ డైరీ ఎంట్రీ, లాకప్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో క్రమక్షణ, సమయపాలన పాటించాలన్నారు. యూనిఫామ్ నీట్‌టర్న్ అవుట్ కలిగి ఉండాలన్నారు. వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే డయల్ 100 కాల్స్ బాధితులకు తక్షణ సహాయం అందించాలన్నారు. పోయిన సెల్‌ఫోన్ గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన సీఈఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆయా కార్యక్రమాల్లో సీఐలు సీతయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐలు పర్వతాలు, హరిప్రసాద్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారుల సంఘం సమస్యలను పరిష్కరించాలి

- వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి వినతిపత్రం
- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): వడ్డెర వృత్తిదారుల సంఘం సమస్యలను పరిష్కరించాలి అని సోమవారం రోజు వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ లు మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైనవృత్తులలో వడ్డెర వృత్తి ఒక్కటన్నారు. పని చేసేటప్పుడు వడ్డెరవృత్తిదారులు కాళ్లు, చేతులు విరిగి వికలాంగులుగా మారుతున్నారని కంప్రెసర్ పనులు, వడ్డెర వృత్తి చేసే సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. కనీసం భీమా పథకం కల్పించాలని కోరారు. అంతే కాకుండా వడ్డెరులకు భవనం కోసం 500 గజాల స్థలం తుర్కయాంజాల్ లోకేటాయించాలని కోరారు. అర్హులైన వడ్డెర వృత్తిదారులకు డబల్ బెడ్ రూమ్ లు, ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారులకు రూ.3000/- వేల రూపాయల ఫించను ఇవ్వాలని కోరారు. అనంతరం తుర్కయాంజాల్ మున్సిపల్ అధ్యక్షులు నర్ర పాండు మాట్లాడుతూ గుట్టలు, క్వారీ లపై పూర్తి హక్కులు వడ్డెర వృత్తిదారుల కే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారుల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సీనీయర్ నాయకులు గండికోట సత్యం, నర్ర.శ్రీధర్, వేముల వాసు ఇరగదీన్ల కొండల్, ఇరగదీళ్ల రమేష్, ఓర్సు శ్రీను, వేముల మల్లేష్, వరికుప్పల వెంకన్న, శ్రీకాంత్, వరికుప్పల వెంకటేష్, బొంత ఆంజనేయులు, ఓర్సు కృష్ణ, వరికుప్పల రాంబాబు, నర్ర రాములు, వినయ్, తుర్కయాంజాల్ మున్సిపల్ 22వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు గుండ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు అండ... పీఎం స్వనిధి

గోదావరిఖని:కరోనా నేపథ్యంలో వ్యాపారాలు సాగక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురైన వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భర్ నిధి(పీఎం స్వనిధి) పట్టణాలు, నగరాల్లోని వీధి వ్యాపారులకు అండగా నిలుస్తోంది. ఇందులో మొదటి విడతలో రూ.10వేలు, మొదటి విడత తీసుకున్న రుణాన్ని పూర్తిగా చెల్లించిన వారికి రెండో విడతలో రూ.20వేలు, రెండో విడత పూర్తిగా చెల్లించిన వారికి మూడో విడతలో రూ.50 వేల రుణాన్ని మంజూరు చేస్తున్నారు. మొదటి రెండో విడతల్లో వరంగల్ మహానగరపాలక సంస్థ మొదటి స్థానంలో నిలవగా కరీంనగర్ నగరపాలిక మొదటి విడతలో నాలుగో, రెండో విడతలో మూడో స్థానంలో నిలిచింది. మూడో విడతలో కరీంనగర్ మొదటి స్థానంలో నిలవగా మొదటి, ,రెండో విడతలో మొదటి స్థానంలోఉన్న వరంగల్ మహానగరపాలక సంస్థ మూడో విడతలో రెండో స్థానానికి పరిమితమైంది. మొదటి విడతలో మూడో స్థానంలో, రెండో విడతలో నాలుగో స్థానంలో నిలిచిన రామగుండం మూడో విడతలో వెనకబడింది. మొదటి, రెండో విడతల్లో నాలుగో, మూడో స్థానంలో నిలిచిన కరీంనగర్ నగరపాలిక మూడో విడతలో మొదటి స్థానంలో నిలవగా రామగుండం నగరపాలిక వెనకబడింది. మొదటి, రెండు విడతల్లో కొనసాగిన ఉత్సాహం మూడో విడతలో కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొదటి, రెండు విడతల్లో వెనకబడ్డ జగిత్యాల పురపాలిక మూడో విడతలో ఐదో స్థానానికి చేరుకుంది. దేశవ్యాప్తంగా 10 లక్షల లోపు జనాభా కలిగిన నగరాలు, పట్టణాల విభాగంలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలవగా, రాష్ట్రంలో మొదటి, రెండో విడతల్లో వరంగల్



మహానగరపాలక సంస్థ, మూడో విడతలో కరీంనగర్ నగరపాలిక ప్రథమ స్థానంలో నిలిచాయి. మొదటి, రెండో విడతల్లో రుణాలు తీసుకున్న వీధి వ్యాపారులు తిరిగి చెల్లించడంలో జాప్యం కారణంగానే మూడో విడత చెల్లింపులో ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది నేరుగా వీధి వ్యాపారుల వద్దకు వెళ్లి తీసుకున్న రుణాలు చెల్లిస్తే అంతకు మించి రుణాలు చెల్లిస్తామంటూ అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం మూడో విడత రుణం చెల్లింపు ప్రక్రియ కొనసాగుతుండగా ఈ రుణం సైతం పూర్తిగా చెల్లిస్తే ఆ తదుపరి మరింత పెంచి మంజూరు చేసే అవకాశముంది.

# ప్రారంభమైన అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

- ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య
- తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటి జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి



యాచారం, సెప్టెంబర్ 11(తీన్మార్ న్యూస్): అంగన్వాడీ టీచర్స్ సమస్యల పరిష్కారం కొరకు యాచారం తాహశీల్దార్ కార్యాలయం ముందు మొదటి రోజు నిరవధిక సమ్మె ప్రారంభించి అనంతరం స్థానిక తాహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేసారు. వివరాల్లో కెళితే తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా యాచారం మండలంలో సంబంధించిన అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కొరకు మొదటి రోజు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సమ్మె సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ ను ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు హెల్పర్స్ కు 5 లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని, ఇలా 25 ప్రధానమైన డిమాండ్లతో సమ్మె కొనసాగుతోంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రభుత్వము ఎన్నో ఏళ్లుగా అంగన్వాడీ ఉద్యోగుల పట్ల మొండి వైఖరి వ్యవహరిస్తుందని తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమించేలా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో ఈ కార్యక్రమం సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, అంగన్వాడి టీచర్ల, ఆయాలు నాయకులు యాదమ్మ, అండాలు, ప్రేమలత, విజయలక్ష్మి, పద్మ, చాంద్ సుల్తానా, విమల, రమణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కూలీల కుటుంబాలకు పరిహారం అందజేత

సామర్లకోట:పట్టణం బలుసుల పేటలో రెండు రోజుల క్రితం చర్చి నిర్మాణ పనుల్లో భాగంగా గోడ కూలి ఇద్దరు కూలీలు మృతి చెందిన సంఘటనకు సంబం ధించి మతుల కుటుంబాలకు, తీవ్రంగా గాయపడిన కూలీ కుటుంబానికి పరిహారాన్ని అందజేశారు.ఒక్కో కుటుంబానికి రూ.12.25 లక్షల చొప్పున మూడు కుటుంబాలకు చర్చి నిర్వాహకులు కాకినాడకు చెందిన పాస్టర్ విజరుకుమార్ నగదు రూపంలో సాయంత్రం కుటుంబాలకు అందజేశారు. చర్చి గోడ కూలిన ప్రమాదంలో పెట్టారు మచ్చ నాగేశ్వరరావు మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ప్రమాదంలో మరో కూలీకి తీవ్ర గాయాల య్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని తెలుగుదేశం, జనసేన పార్టీలు గత రెండు రోజులుగా పోలీస్ స్టేషన్ వద్ద కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాగా కాకినాడలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో చర్చి యజమాని, జనసేన పెద్దా పురం నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మల



రామస్వామి (బాబు), ఇతర దళిత సంఘాల నాయకులు మధ్య చర్చలు సఫలమయ్యాయి. దానితో కుటుంబా లకు ఒక్కొక్కరికి రూ. 12.25 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు పాస్టర్ విజరు కుమార్ అంగీకరించారు. దీంతో నాయ కులు ఆందోళనను విరమించారు.

# పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో మొక్కలు నాటిన పరిశోధక విద్యార్థులు

- మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాద వాతావరణం ఏర్పడుతుంది : ప్రో. పీ. శ్రీనివాస్ రావు



హన్మకొండ కేయు, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): సోమవారం కాకతీయ యూనివర్సిటీ ప్రభుత్వ పాలనా మరియు మానవ వనరుల విభాగంలో విభాగ అధిపతి ప్రో. పెదమళ్ళ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో విభాగ పరిశోధకులు, విద్యార్థులు వివిధ రకాల పండ్ల మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా విభాగ అధిపతి ప్రో. పెదమళ్ళ శ్రీనివాస రావు మాట్లాడుతూ వివిధ రకాల పండ్ల మొక్కలను నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించడమే కాక ఆహ్లాద వాతావరణం ఏర్పడుతుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రో. తోపుచర్ల యాదగిరి రావు, డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను, డా. సుచేరితా పాల్, పరిశోధనా విద్యార్థులు పాల్గొన్నారు.

# పక్షుల కోసం మన ఇంటి మేడలపై నీళ్లు పెట్టండి

విజయనగం : ఎండల తీవ్రత దృష్ట్యా మన ఇండ్ల మేడల పైన, ప్రహరీ గోడల పైన పక్షులు త్రాగేందుకు వీలుగా గిన్నెల్లో మంచినీటిని పెట్టా లని జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజి పిలుపునిచ్చారు. స్థానిక బొబ్బాదిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణాజి మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున మనుషులతో పాటు పశుపక్షాదులు కూడా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ చలి వేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మన ఇండ్ల మేడల పైన, ప్రహరీ గోడల పైన పక్షులు త్రాగేందుకు వీలుగా మన ఇండ్లలో ఉండే స్టీలు పాత్రలలో మంచినీటిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయంలో ఇంటికే పరిమితం కావాలని తెలిపారు. తప్పనిసరి పరిస్థితులలో బయటకు వస్తే తలపై టోపీ లేదా తెల్లటి కాటన్ వస్త్రాన్ని కప్పుకోవాలని ఆయన సూచించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎరుకొండ ఆనంద్, శాంత కుమారులు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్స్ ప్రచారంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని అన్నారు. వేసవి తాపము నుంచి బాటసారుల దాహార్తిని తీర్చేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో




మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ చలివేంద్రాన్ని సుమారు 50 రోజులపాటు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు షినగం శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక వేదిక రాష్ట్ర కన్వీనర్ గంద్రేటి శ్రీను అలియాస్ దప్పు శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి పి. షణ్ముఖరావు, జిల్లా కమిటీ ప్రతినిధులు సూర్యనారాయణ, శీరాపు శ్రీనివాసరావు, డాక్టర్ పైల రమేష్, జేవివి జిల్లా కోశాధికారి పి.రమేష్, గంద్రేటి రమణ, డాక్టర్ ఏవి రాజశేఖర్, గెద్ద చిరంజీవి, గంద్రేటి నిర్మల, పచ్చిపాల అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారంను సద్వినియోగం చేసుకోండి

సామర్లకోట :ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక పరిహారాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాలు పిలుపునిచ్చారు. పెద్దాపురం మండలం, జి.రాగంపేటలోని ఎఎస్ అగ్రోస్ ఫ్యాక్టరీలో గత ఫిబ్రవరి నెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో మరణించిన ఏడుగురు కార్మికుల కుటుంబాలకు ఒక్కక్కరికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.25 లక్షలు, ప్రభుత్వం రూ.25 లక్షలు వెరశి రూ.50 లక్షలు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఆర్అండ్బి మంత్రి దాడిశెట్టి రాజాలు పంపిణీ చేశారు. కలెక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు మతుల కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఎక్స్గ్రేషియా మొత్తం రూ.25 లక్షలు, ఆయిల్ ఫ్యాక్టరీ వర్క్మన్ కాంపన్సేషన్ చట్టం కింద చెల్లించిన రూ.25 లక్షలు వెరసి మొత్తం రూ.50 లక్షల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ ప్రమాదంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలానికి చెందిన ఎస్.టి వర్గానికి చెందిన ఐదుగురు వ్యక్తులు, పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన ఇరువురు బిసి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించారు. మతులు వెచ్చంగి కృష్ణ, వెచ్చంగి నరసింహ, వెచ్చంగి సాగర్, కురవడు బొంజుబాబు, కుర్రా రామారావు (ఎఎస్ఆర్ జిల్లా), కట్టమూరి జగదీష్, యల్లమిల్లి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు మంత్రి ఈ సహాయాలను అందజేశారు. ప్రమాదవశాత్తు కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆ లోటును కొంతవరకైనా తీర్చి, ఆయా కుటుంబాలను ఆదుకు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఆప్తులను కొల్పోయిన కుటుంబాలకు ఆర్హత మేరకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ ప్రమాదంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలానికి చెందిన ఎస్.టి వర్గానికి చెందిన ఐదుగురు వ్యక్తులు, పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన ఇరువురు బిసి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించారు. మతులు వెచ్చంగి కృష్ణ, వెచ్చంగి నరసింహ, వెచ్చంగి సాగర్, కురవడు బొంజుబాబు,జి.రాగంపేట సంఘటన మతుల్లో 5గురు ఎస్.టి.ల కుటుంబాలకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా లక్ష రూపాయల సహాయాన్ని ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే జారీ చేశారని, అలాగే ఒక్కొక్క కుటుంబానికి ఎకరం భూమి పంపిణీకి ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే మృతులలో వైఎస్ఆర్ బీమా పథకం కింద అర్హులైన నలుగురికి కుటుంబాలకు ఒక్కక్కరికీ ఐదు లక్షల



పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపి వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, అరకు ఎ%ఎ%ంఎల్ఏ చెట్టి ఫాల్గుని, పెద్దాపురం ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ రూరల్ ఎంఎల్ఏ కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జగ్గంపేట ఎంఎల్ఏ జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు ఎంఎల్ఏ పర్వత పూర్ణచంద్రప్రసాద్, డిఆర్ఓ కె.శ్రీధరరెడ్డి, పెద్దాపురం ఆర్డిఓ జె.సీతారామారావు, ఫాక్టరీస్ డిప్యూటీ ఛీఫ్ ఇన్స్పెక్టర్ వి.రాధాకష్ణ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లాబర్ జి. లక్ష్మీనరసయ్య, తహాశీల్దార్లు వజ్రపు జితేంద్ర, శివకుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో, జగనన్న లేఔట్ పునాదులతో సరి!

వేపాడ : వేపాడ మండలంలో జగ్గయ్యపేట గ్రామంలో ఇంటి నిర్మాణ మునకు స్థలము లేని నిరుపేదలను గుర్తించి జగనన్న గృహములో నిర్మించుకొనుటకు ఆవిడిగా, దుందుడుకుగా, అనాలోచితంగా, జిల్లా అధికారులు మెప్పు పొందాలని ఉద్దేశంతో గత ఎమ్మార్వో రెండు చెరువుల మధ్య చెరువు గర్భములో ఇళ్ల స్థలము కేటాయించి ఇంటి నిర్మాణమునకు పట్టాలు కూడా జారీ చేయడం జరిగింది, ఏమాత్రం వర్షం వచ్చినా వర్షపు నీరుతో చెరువు నిండి ఇళ్లలో నివసించడానికి వీలు లేకుండా ముంపుకు గురై అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. లబ్ధిదారులు అధికారులు బాధలు పడలేక పునాదులు తీసి పిల్లర్స్ కూడా వేశారు, గృహ నిర్మాణ సంస్థ లబ్ధిదారులకు ఇనుము, సిమెంట్ కూడా ఇవ్వడం జరిగింది. త్రాగునీటి బోరు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. నేటికి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంటి నిర్మాణమునకు వేసిన పిల్లర్స్ మాత్రమే కనిపిస్తున్నాయి.

# ఉపాధి కూలీలకు వేసవి అలేవెన్స్ లు ఇవ్వాలి : సిపిఎం

వి ఆర్ పురం: మండలంలోని ప్రచార రణభేరీలో భాగంగా రామవరం గ్రామ పంచయతీలో కోప్పల్లి. శబరి రాయిగూడెం. తెల్లవారి గుంపు మూడు గ్రామంలోనీ ప్రచార బేరి భాగంగా ప్రతి ఇంటికి కరపత్రాలు పంచుతూ సమస్యలు తెలుసుకుంటూ ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలకు సందర్శించడం జరిగింది. ప్రచార బేరి బృందం ముందు కూలీలు తమ సమస్యలను వెళ్ళబుచ్చారు తదుపరి సిపిఎం మండల నాయకులు వడ్లది రమేష్ మాట్లాడుతూ పోలవరం భూమి ప్యాకేజీ ఇవ్వాలనీ కోరుతూ శబరి రాయిగూడెం వరదలకు వచ్చిన ముఖ్య మంత్రీ ఇచ్చిన హామీ 10వేలు నష్ట పరిహారం అందలేదనీ పోలవరం ముంపులో చేర్చి నష్ట పరిహారం ఇవ్వాలని కోప్పల్లి తెల్లవారి గుంపు గ్రామాల నిర్వాసితులకు 300 ఎకరాల భూమికి నష్టపరిహారం వారు డిమాండ్ చేశారు. తదుపరివారు ఉపాధి హామీ పని ప్రదేశాలను కు రావాల్సిన అలీవెన్స్ మజ్జిగ నీళ్ళు మెడికల్ కిట్టులు టెంట్ ఇవ్వాలనీ గునపం తట్టపారకు కూలీ ఇవ్వాలన్నారు. ఈసందర్భంగా సిపిఎం మండల నాయకులూ వడ్లధి రమేష్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం




వచ్చిన తరవాత అటువంటి ఉపాధి పని లాక్అలేవెన్స్ ఆపారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలూ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చుతున్నాయని విమర్శించారు. జగనన్న మా భవిషత్ కార్యక్రమములో జగన్ స్టికర్స్ అంటుస్తున్నారే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదనీ అవేదన వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో నాయకులూ కుంజా నాగిరెడ్డి ఉపాధి కూలీలు ప్రజలు పాల్గొన్నారు.

# కాలుష్యం కోరల్లో చిక్కుకున్న గోదావరి

ధవళేశ్వరం : ధవళేశ్వరం గ్రామంలో గోదావరి డెల్టా కాలువ చెంతనే ధవళేశ్వరం పంచాయతీ వారు యదేచ్ఛగా గోదావరి నది తీరాన డంపింగ్ యార్డ్ ల మార్చివేసి ధవళేశ్వరంలో ధవళేశ్వరం ఊరి చెత్తనంతా తీసుకు వచ్చి ఎదైచ్ఛక గోదావరి నది ఒడ్డున ట్రాక్టర్లతో డైరెక్ట్ గా గోదావరిలోకి డంపింగ్ చేస్తున్నారు. కలెక్టర్ ఇలకాలోనే ఈ విధంగా జరుగుతున్న కనీసం డిపిఓ ఆఫీస్ పక్కనే ఉన్న బాధ్యత రహితంగా ధవళేశ్వరం పంచాయతీ వారు యదేచ్ఛగా కాలువ చెంతనే కిలోమీటర్ పొడవునా చెత్త డంపింగ్ చేస్తూ ప్రోక్లైన్లతో ఆ డంపింగ్ చేసిన చెత్తనంతా గోదావరిలోకి నెట్టేస్తూ రాత్రుళ్ళు నిప్పు పెట్టి వెళ్ళిపోతున్నారు. పారిశుధ్య కార్మికులు చెత్త తీసుకొచ్చి వేయడం వలన ఆ ప్రాంతమంతా దుర్వాసన రావడంతో పాటు పారిశుద్ధ్య కార్మికులు నిప్పు పెట్టడంతో ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలతో కూడిన పొగ పీల్చిడం వలన కాలుష్య కొరలో రహదారి మీద వెళ్తున్న వాహనదారులకు ఆ చుట్టూ ఉన్న పొగ విపరీతంగా కమ్మేయ దంతో యాక్సిడెంట్లు నిత్యం జరుగుతూనే ఉన్న పట్టించుకున్న



పాపాన్న పోవట్లేదు అంతేకాకుండా సమీపంలోనే ఉన్న గవర్నమెంట్ బాలుర్ హై స్కూల్ విద్యార్థులు టీచర్స్ ఆ కాలుష్యంతో కూడిన గాలిని పిలుస్తూ కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. దీనిపైన అధికారులు చర్యలు తీసుకొని చెత్తను డంపింగ్ యార్డ్ లో వేసేలా చర్యలు తీసుకుని పరిష్కరించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

# బాదములతో ఆరోగ్య లక్ష్యాలను చేరుకోండి..

అత్యంత ప్రాచీనమైన వ్యాయామ రూపం యోగా. భారతదేశంలో ఐదు వేల సంవత్సరాల క్రితమే యోగా పుట్టినది. శారీరక, మానసిక, భావోద్వేగ సంక్షేమానికి ప్రతిరూపంగా యోగా కీర్తించబడుతుంది. ప్రతి రోజూ యోగాను ఆచరించడంతో పాటుగా సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం, సంక్షేమం సాధ్యమవుతుంది. అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రతి సంవత్సరం 21 జూన్ నాడు నిర్వహిస్తున్నారు. తద్వారా మరింత స్పృహ, ఆలోచన్మాక జీవనం చుట్టూ అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నారు. యోగా దినోత్సవం సమీపిస్తోన్న వేళ, యోగా అభ్యసించడంతో పాటుగా ఆరోగ్యం, పౌష్టికాహార డైట్‌కు తగిన తోడ్పాటును పొందవచ్చు. డైట్‌తో ఓ గుప్పెడు బాదములు జోడించడమనేది ఆరోగ్యవంతమైన ప్రయాణానికి తొలి అడుగు. ఇవి పౌష్టికాహార స్నాకింగ్ అవకాశంగా నిలువడంతో పాటుగా గుండె ఆరోగ్యం, మధుమేహం, బరువు నిర్వహణ, చర్మ ఆరోగ్యంకు ప్రయోజనాలు కలిగిస్తాయి. బాదములలో జింక్, ఐరన్, విటమిన్ ఈ వంటివి ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తికి తోడ్పడతాయి. వెల్‌నెస్ కన్సల్టెంట్-న్యూట్రిషన్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ, "కార్డియోవాస్క్యులర్ వ్యాధులతో ఇబ్బంది పడే రోగులు యోగా అనుసరించడంతో పాటుగా ఆరోగ్యవంతమైన ఆహారపు అలవాట్లు ప్రయోజనకరంగా ఉంటాయి. యోగాతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. దానితో పాటు రక్తప్రసరణ కూడా సరిగా జరుగుతుంది. అదనంగా, ప్రతి రోజూ బాదములను తీసుకుంటూ యోగా ప్రక్రియను అనుసరిస్తే ఆరోగ్యం మెరుగుపడుతుంది.

క్లీనికల్ అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం గుండె వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో బాదములు ఎంతగానో సహాయపడుతున్నాయి. ఇటీవల యుకెలో జరిగిన ఓ అధ్యయనంలో సాధారణ స్నాక్స్‌కు బదులుగా బాదములు తీసుకోవడం వల్ల హార్ట్ రేట్ వేరియబిలిటీ(హెచ్ఆర్‌వీ) మెరుగుపడటంతో పాటుగా మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుందని తేలింది. పర్యావరణ- మానసిక సవాళ్లను స్వీకరించడంలో హృదయం ఎంతమేరకు స్వీకరిస్తుందనే దానికి ఇది కీలక సూచిక. మందగించిన హెచ్ఆర్‌వీతో కార్డియో వాస్క్యులర్ వ్యాధులు కూడా అనుసంధానితమై ఉండటంతో పాటుగా కార్డియాక్ మరణాలకూ కారణమవుతుంది" అని అన్నారు. సుప్రసిద్ధ టెలివిజన్-సినీ నటి నిషా గణేష్ మాట్లాడుతూ, "నా సమగ్రమైన వెల్‌నెస్ ప్రక్రియలలో కొన్ని రకాల వ్యాయామాలు అనుసరించడం ఉంటుంది. దానిలో యోగా నాకు అత్యంత ఇష్టమైన ప్రక్రియ. మనసు ప్రశాంతంగా ఉంచడంలో యోగా సహాయపడుతుంది. ఒకరి శరీరం సౌకర్యవంతంగా వంచడంలోనూ అది సహాయపడుతుంది. దీనితో పాటుగా మనం తీసుకునే ఆహారం కూడా ఆరోగ్యవంతమైనది ఉండాలని కోరుకుంటుంటాను. మనసు, శరీరంకు తగిన పోషకాలను అందించడంలో ఆహారం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యవంతమైన, సమతుల హారం తీసుకోవడంతో పాటుగా పౌష్టికాహారం అయినటువంటి బాదములు కూడా తీసుకుంటుంటాను. ఇవి రోజంతా పూర్తి శక్తివంతంగా నిలిచి ఉండటంలో తోడ్పడతాయి. బాదములలో విటమిన్ ఇ, ప్రొటీన్‌తో ఇతర కీలక పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల నా డైట్‌లో వీటిని జోడించుకోవడాన్ని ఓ అలవాటుగా మార్చుకున్నాను" అని అన్నారు.

# రేడియోతో 'పర్యావరణ' అవగాహన..!

మానవ జీవితాలు 'పర్యావరణం' తో ముడిపడి ఉన్నాయి. కానీ ఎన్నో ఏళ్ల నుంచి మనుషుల నుంచే తీవ్ర ముప్పు ఎదుర్కొంటున్న భూగ్రహాన్ని ఇలానే నాశనం చేస్తూ పోతే.. మన మనుగడ చాలించేందుకు మరెన్నో రోజులు పట్టదు. ప్రపంచ మేధావులంతా ఏసీ గదుల్లో, అద్దాల మేడల్లో చర్చించి తీర్మానాలు చేసినంత మాత్రాన తీరే సమస్య కాదిది. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణను తమ బాధ్యతగా భావించి తగిన చర్యలు తీసుకోనంత వరకు ఇది కలగానే మిగిలిపోతుంది. ఈ మేరకు గ్రామీణుల్లో వాతావరణం పై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఓ గొంతుక ఉద్యమిస్తోంది. దాదాపు 200 గ్రామాల్లో ప్రకృతి సంరక్షణ పై చైతన్యాన్ని రగిలించి, స్పష్టమైన మార్పునకు కృషి చేస్తున్న ఆ వ్యక్తే 'వర్షా రైక్వార్'. అట్టడుగు వర్గాల్లో వాతావరణ మార్పు గురించి 'రేడియో' ద్వారా తెలియజేస్తున్న ఈ చేంజ్ మేకర్ గురించి మరిన్ని విశేషాలు.. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మధ్య విభజించబడిన ఓ కొండప్రాంతమే 'బుందేల్‌ఖండ్'. ఇక్కడి ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం కాగా ఈ ప్రాంతమంతా 'కరువు' ఛాయలు



తాండవించేవి. భూగర్భ జలాలు అడుగంటి బావులు ఎండిపోవడంతో మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల మేర నడిచేవారు. చుట్టుపక్కల దాదాపు 200 గ్రామాల్లో ఇదే పరిస్థితి, ఏ ప్రభుత్వం వారిని పట్టించుకోలేదు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎన్నాళ్లో ఎదురుచూశారు. కానీ తమ జీవితాలు బాగుపడాలంటే ఒకరిపై ఆధారపడటం, ఇంకొకరిని నిందించడమో కాదని వాళ్లకు అర్థమయ్యేలా చెప్పింది 'వర్షా రైక్వార్'. మధ్యప్రదేశ్‌లోని ఓర్చా అనే చిన్న గ్రామంలో పుట్టిన 'వర్ష'.. పచ్చని పంటపొలాల మధ్య పెరిగింది.

కానీ తన వయసు పెరుగుతున్న కొద్దీ ఆ పచ్చని పొలాలన్నీ ఎండిపోయాయి. అయితే ఆ ప్రాంతంలో వర్షపాతం తగ్గేందుకు కారణమేంటో తెలుసుకునేందుకు ప్రయత్నించింది వర్ష. మారుతున్న వాతావరణం.. వ్యవసాయాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అవగాహన చేసుకుంది. అరణ్యాలు, నదులతో కూడిన సహజ పర్యావరణ వ్యవస్థ ప్రాముఖ్యతను కూడా అర్థం చేసుకుంది. పర్యావరణం, వ్యవసాయం మధ్య ఉన్న సంబంధం గురించి చాలా మందికి అవగాహన లేదని గ్రహించి ఈ అంతరాన్ని తగ్గించేందుకు ఆమె రేడియోను గొప్ప సాధనగా భావించింది. 'రేడియో బుందేల్‌ఖండ్' 90.4 %ఖీవీ%లో ఆర్‌జే(రేడియో జాకీ)గా 'శుభకల్ అభియాన్' (మిషన్ బెటర్ టుమారో) పేరుతో స్థానిక భాష బుందేలిలో ప్రసారమయ్యే రేడియో కార్యక్రమం ద్వారా 'పర్యావరణ పరిరక్షణ' కోసం తన వాణి వినిపిస్తోంది. ఈ మేరకు ఐదేళ్ల నుంచి వాతావరణ మార్పు, పర్యావరణ క్షీణత గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. ఇది బుందేల్‌ఖండ్‌లోని నాలుగు జిల్లాల్లో(ఝాన్సీ, దాతియా, నివాది, టీకామ్‌ఘర్) 200కు పైగా గ్రామాల్లో ప్రసారమవుతోంది. దాదాపు 5 లక్షల మంది శ్రోతలు వర్ష చెప్పే మాటలను శ్రద్ధగా వింటారు.

స్థానిక సమస్యలు ప్రస్తావిస్తూ 'బెటర్ టుమారో' తీసుకురావడం గురించి వర్ష ఈ కార్యక్రమంలో మాట్లాడుతుంది. ఎందుకు విద్యుత్, నీటిని ఆదా చేయాలి? మన చుట్టూ పచ్చదనం ఎందుకు ఉండాలి? చెట్లను ఎందుకు నాటాలి? వంటి చిన్ని సమస్యలకు తనదైన పరిష్కారాలు చెబుతుంది. సేంద్రీయ వ్యవసాయం, సుస్థిరత ప్రాముఖ్యత తో పాటు మరిన్ని విషయాల గురించి ప్రజలతో మాట్లాడేందుకు కూడా ఈ కార్యక్రమాన్ని ఓ వేదికగా చేసుకుంది. సంభాషణ ఎల్లప్పుడూ ఇరువైపులా ఉండేలా జాగ్రత్త వహిస్తుంది. వీధి నాటకాలు నిర్వహించడం, వాల్ పెయింటింగ్స్ వేయించడం, సమస్య గురించి

అవగాహన కల్పించడానికి వివిధ కళారూపాలను ఉపయోగించడం ప్రారంభించింది. ప్రపంచ బ్యాంకు నిధులతో రేడియోలో గ్రామీణ రియాలిటీ షో ' కౌన్ బనేగా శుభ్ కల్ లీడర్'ను నిర్వహించింది. దీని కోసం 100 గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించి 140 మందిని ఎంపిక చేశారు. ఆయా గ్రామీణులతో కిచెన్ గార్డెన్స్, అగ్రో ఫారెస్ట్రీ, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించింది. ఈ షో వాతావరణ మార్పుల గురించి అవగాహనను వ్యాప్తి చేయడమే కాకుండా ప్రజల ప్రవర్తనలో నిజమైన, స్పష్టమైన పరివర్తన తీసుకొచ్చింది. రెండేళ్లపాటు నిర్వహించబడిన ఈ షో.. రేడియోలో ప్రసారమైన భారతదేశపు మొట్టమొదటి గ్రామీణ రియాలిటీ షో గా పేరు సంపాదించింది. వాతావరణ మార్పు గురించి నేనెందుకు పట్టించుకోవాలి? నాకేం లాభం? అంటూ మొదట్లో భావించారు. కానీ మెల్లగా వారిలోనూ మార్పు వచ్చింది. జనం అర్థం చేసుకుంటున్నారు. ఇప్పుడు వాళ్లే స్వయంగా మా స్టేషన్‌కు కాల్ చేసి, తాము నాటిన చెట్లు లేదా తమ పొలాల్లో అమలు చేస్తున్న చర్యలు గురించి మాట్లాడతారు. ఫలితంగా, ప్రభుత్వ వ్యవసాయ శాఖ కూడా గ్రామస్తులకు ఆరోగ్యకరమైన, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పించేందుకు శిక్షకులను పంపుతోంది.

## సంస్కారాలు... అంతరార్థం..

భారతీయ సంస్కృతిలో చెప్పబడినవన్నీ సమాజహితం కోసమే ఉద్దేశించబడినవి. సమాజం అంటే మనుష్యులు తప్ప వేరెవరో కాదు. అందుకే మన సంప్రదాయాలు మానవ వికాసానికై ఋషులచే నిర్దేశించబడ్డాయి. ఈ సంప్రదాయాలనే సంస్కారాలు అని చెబుతారు. మన జీవితాలు ఏదో ఒక దశలో ఈ సంప్రదాయాలను అనుసరించే ముందుకు సాగుతుంటాయి. మనుస్మృతి ఈ సంస్కారాలను 12 సంస్కారాలుగా గుర్తించింది. 1. వివాహం, 2. గర్భాదానం, 3. పుంసవనం, 4. సీమంతం, 5. జాతకర్మ, 6. నామకరణం, 7. అన్నప్రాశనం, 8. చూడాకర్మ, 9. నిష్క్రమణం, 10. ఉప నయనం, 11. కేశాంతం, 12. సమా వర్తనం. అయితే మరికొంతమంది స్మృతి కారులు ఈ సంస్కారాలను షోడశ (16) సంస్కారాలుగా పేర్కొన్నారు. కర్ణభేదం, విద్యారంభం, వేదారంభం, అంత్యేష్టి అంటూ మనువు చెప్పిన 12 సంస్కారాల కు, ఈ నాలుగు సంస్కారాలను జోడించి షోడశ సంస్కారాలుగా గుర్తించారు. మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకు సంస్కారమయమే. ఇందులో అంత్యేష్టి తప్ప మిగిలిన 15 కర్మల ద్వారా జీవుడు సంస్కరింపబడుతూ మరణం తర్వాత ఉత్తమలోక ప్రాప్తిని పొందడం జరుగుతుంది. సంస్కారాల వలన జన్మాంతర దోషాలు కూడ తొలగి మానవ జీవిత లక్ష్యమైన మోక్షప్రాప్తి సిద్ధిఇస్తుంది. సంస్కారాల ఆచరణ మనిషి జీవితంలో వివా హంతో మొదలవుతుంది. అంటే తల్లి గర్భంలో ఏర్పడే పిండం పవిత్రంగా ఏర్ప డాలన్నదే. స్త్రీ పురుష సంయోగం మంత్రం చేత పునీతమవుతుంది. అంటే తల్లి గర్భంలో ఏర్పడే పిండం పవిత్రంగా ఏర్పడాలన్నదే. స్త్రీ పురుష సంయోగం మంత్రం చేత పునీతమవుతుంది. తద్వారా మన సంస్కారాల ప్రధానోద్దేశ్యం జీవుల క్షేమమేనని తేటతెల్లమవుతోంది. వేదోపనిషత్తుల ప్రకారం మన శరీరం ఐదు అంశాలమయంగా విభజింపబడింది.



## టాటా పవర్ 3,000 మంది యువతకు శిక్షణ!

(న్యూఢిల్లీ)

భారతీయ పునరుత్పాదక రంగం(రెన్యువబుల్ ఎనర్జీ)లో నైపుణ్యాన్ని పెంచేందుకు దేశీయ అతిపెద్ద సంస్థ టాటాకు చెందిన టాటా పవర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పునరుత్పాదక రంగంలో 3,000 మంది యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. అలాగే, 2025 నాటికి మొత్తం 5,000 మంది యువతకు ఈ రంగంలో పని చేసే విధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొంది. టాటా పవర్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(టీపీఎస్‌డీఐ) ఇప్పటివరకు సాంప్రదాయ, పునరుత్పాదక ఇంధన టెక్నాలజీల్లో 1.4 లక్షల మందికి శిక్షణ ఇచ్చింది. గ్రీన్ ఎనర్జీ పరిశ్రమల్లో ఉద్యోగాల కోసం యువతను సిద్ధం చేస్తూనే,

మెరుగైన నైపుణ్యాన్ని కలిగి ఉండేలా సంస్థ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. దాదాపు 3,000 మందికి కొత్తగా శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని, 2025 నాటికి 5,000కు పెంచనున్నామని కంపెనీ ఓ ప్రకటనలో వివరించింది. ఈ శిక్షణలో భాగంగా యువతకు అత్యాధునిక, సమర్థవంతమైన నైపుణ్యం అందేలా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్, రూఫ్‌టాప్ సోలార్ ఫొటోవోల్టాయిక్ ఇన్‌స్టాలేషన్, నిర్వహణ, స్మార్ట్ మీటర్ల ఇన్‌స్టాలేషన్, హోమ్ ఆటోమేషన్ కోసం సోలార్ ఫొటోవోల్టాయిక్‌లలో శిక్షణ ఉంటుందని కంపెనీ తెలిపింది. భారత్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాధించేందుకు, 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియో లక్ష్యం దిశగా ప్రగతిని సాధిస్తోంది. దేశీయ విద్యుత్ పరిశ్రమ రూపాంతరం కాబోతోందని, దీనికోసం టాటా పవర్ సంస్థ సిద్ధంగా ఉందని కంపెనీ ప్రతినిధి వెల్లడించారు.

# సుపుత్రులు కులాభరణులు..

పున్నామో నరకత్రయా ఇతిపుత్ర:" అని లోకోక్తి. అనగా పుత్రులు కన్న తల్లిదండ్రులను నరకం నుండి తప్పిస్తారు. అపుత్రస్యగతిర్నాస్తి" అని సూక్తి. పుత్రులు లేని వారలకు సద్గతులు గల్గవు. ఆంధ్ర మహాభారతంలో ఆదిపర్వంలో ఆది కవి నన్నయ్యగారు పుత్రులను గురించి చెబుతూ " నిత్యమై న ధనము- నిర్మల కీర్తియ" అన్నారు. నిర్మల కీర్తిని సంపాదించిన కుమారుల వల్ల కన్న వారికి తేజస్సు కలుగుతుంది. తనయులు ఉత్తములయితే తల్లిదండ్రులకూ, వారి వంశానికి, సమాజానికి దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు కలుగుతాయి. ఆ కుమారులే చెడ్డవారు అయితే కన్నవారికి ఎంతో అప్రతి ష్ఠ. గుణవంతుడైన పుత్రుడే ఎంతో ప్రసన్నుని చేస్తాడు. శ్రీనాథ మహాకవి పల్నాటి వీరచరిత్రలో ఇలా తెలిపాడు. తండ్రి కష్టంబు దప్పింపలేని- పుత్రుడుండిన నేమిపోయిన నేమి" అని అన్నాడు. కాశీ ఖండకావ్యంలో జననీ జనకులగొల్చుట కంటెను తనయున కత్యధికమైన ధర్మముగలదే" యన్నాడు.



అలాగే సుమతి శతకారుడు తన శతక పద్యాలలో కంఎఎ "పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడె పుట్టదు జనులా పుత్రుని కనుగొని పొగడగ పుత్రోత్సాహంబునాడు- పొందురు సుమతీ" అంటూ పుత్రులను పొగడాలి అంటే ఆ పుత్రుడు గుణవంతుడై ఉండాలి. ఉత్తముడై సమర్థుడై ఉండాలి. అప్పుడే కన్న వారికీ వంశానికి కీర్తి అన్నాడు. ప్రాచీన కవి పాల్కురికి సోమనాథుడు బసవ పురా ణంలో ఇలా అన్నాడు. "కులదీపకుడు బుట్ట- కులము వర్ధిల్లు కులనాశకుడు బుట్ట కులమెల్ల డ్రంగు" అన్నాడు. యోగి వేమన తమ నీతి శతకంలో తనయుడు అనుపమ సద్గుణ సమృద్ధిచే, మాతాపితలకు ఆనంద కరుడు కావాలి. అపుడే ఆ తనయునికి జన్మ సాఫల్యం కలుగుతుంది. వేమన ఒక పద్యంలో- "తల్లిదండ్రి మీద దయలేని పుత్రుడు/పుట్టలేనివాడు గిట్టనేమి?/పుట్టలోని చెదలు పుట్టవా గిట్టవా" అంటూ/"నందనుడు పెరిగి పెద్దల/ కందరికి విధేయుడైన నానందమగున్/బొందిక చెడి సత్పురుషుల/నిందను బడజింతగలుగు విక్కము వేమా" అని వచించారు. మార్కండేయ పురాణంలో మారన-/"పుత్రుడు పుట్టమి మేలుకు/పుత్రుడు జన్మించుటకంటే బురుషనకు దు/ష్పుత్రుడు దహించు నిజ చా/రిత్రాగ్నిని దండ్రిమనము రేయును బగలున్" అన్నాడు. శ్రీనాథుడుకు పుత్రత్వంబుకంటె నపుత్రత్వం బు మేలు అన్నాడు. తెనాలి రామకృష్ణ ఇలా తెలిపాడు. శీ లాలిత్యము- నిత్య శుద్ధియు- గుణోత్సేకంబును స్థల్గియు ర్వేల స్ఫూర్తితో ప్రకాశించే తండ్రి అనే సముద్రంలో చంద్రునిలాగా జన్మించాలి కుమారుడు. అలాకాకుండా పాపాత్ముడై పుడి తేసాల గ్రామఖనిలో జాత్వల్ప పాషాణము పుట్టినట్లుంటుంద"ని వర్ణించాడు. కొడుకులు కీర్తిమంతులైతే తల్లిదండ్రులకు స్వర్గం- అపకీర్తి పరులైతే నరకం. కీర్తిమంతులైతే తల్లిదండ్రులకు ఒక వెలుగు అనగా కీర్తి లభిస్తుంది. మూ ఢుల వలన మాతాపితరులకు అలాంటి వెలుగు లభించదు. జీవిత మంతా చీకటిన నుభవించవలసినదే. కీర్తిని సంపాదించి కన్నవారికీ, వంశానికీ మంచి పేరు తేవాలి కుమా రులు. ఉత్తమ గుణ సంజాతులు కావాలి. కొడుకులు కీర్తిమంతులైతే తల్లిదండ్రులకు స్వర్గం- అపకీర్తిపరులైతేనరకం. కీర్తిమంతులైన పుత్రుల వలన మాతాపితరులకు అలాంటి వెలుగు లభించదు. జీవితమంతా చీకటిననుభవించవలసినదే. గురువుల- పెద్దల పట్ల వినయవిధే యతలు ప్రదర్శించి, ఆదర్శపుత్రు లు కావాలి. శ్రీ కృష్ణ దేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులలో దూర్జటి కవి ప్రసిద్ధుడు. శివభక్తుడు. శివారాధకుడు. ఆయన తన కాళహస్తీశ్వర శతకంలో కుమారుల ప్రస్తావన గావిస్తూ ఒక చక్కని పద్యం రచించారు. "కొడుకుల్ పుట్టరటంచునేడ్తు రవి వేకుల్- జీవన భ్రాంతులై / కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రునకనేకుల్ వారిచే యేగతుల్ / బడసెన్, పుత్రులు లేని యాశుకునకున్ వాటిల్లెనో దుర్గతుల్ / చెడునే మోక్షపదంబపుత్రునకున్ శ్రీ కాళహస్తీశ్వరా" అంటూ చెడ్డ కుమారుల వలన మహా భారతంలో అన్నదమ్ముల మధ్య కురుక్షేత్ర సంగ్రామం జరిగింది. వంశమే నాశనమైపోయింది. ధృతరాష్ట్రుడు, గాంధారీదేవి దుర్యోధనుని వలన జీవితాంతం దు:ఖం లో మునిగిపోవల్సి వచ్చింది. భారతీయ సాహిత్యంలో ప్రాచీన- ఆధునిక కవులు కూడా కుమారుల విషయాలను తమ రచనలో ప్రస్తా వించి లోకానికి కనువిప్పు కల్గించారు. ఆధునిక కవులైన మధునాపంతులు, విశ్వనాథ, కరుణ శ్రీ, కవి కోకిల గుర్రం జాషువాగారలు తమ పద్య రచనల ద్వారా లోకా నికి సందేశాన్ని అందించారు.

# అసమాన శాస్త్ర పరిశోధకుడు విలియం క్రూక్స్..

విలియం క్రూక్స్ ప్రఖ్యాత బ్రిటిష్ భౌతిక, రసాయన శాస్త్రవేత్త. క్రూక్స్ రేడియో వికిరణ మాపకం ఆవిష్కర్త. అయన ఉత్సర్గ నాళం రూపకల్పనకు మార్గదర్శి. థాలియం అనే క్రొత్త మూలకాన్ని కనుగొన్నాడు. రాయల్ కాలేజ్ ఆఫ్ కెమిస్ట్రీ, లండన్ లో వర్ణపట శాస్త్రం పై విస్తృత పరిశోధనలు చేశాడు. ఆయన తయారుచేసిన ఉత్సర్గ నాళాన్ని క్రూక్స్ నాళం అనికూడా అంటారు. ఆయన పరిశోధనల ఫలితంగా సెలేనియం యొక్క సంయోగ పదార్థములు కనుగొనబడ్డాయి. ఆయన కేంద్రక రేడియో ధార్మికతను అధ్యయనం చేయుటకు ఉపయోగించే పరికరం %ంజూఅత్థ్రుతీఅంఎశీజూవ% ను కనుగొన్నాడు. పదార్థం యొక్క స్థితులలో (ఘన, ద్రవ, వాయు) నాల్గవ స్థితి అయిన ప్లాస్మాను కనుగొనుటలో, ఆ స్థితిని గుర్తించుటలో మొదటి శాస్త్రవేత్తగా నిలచాడు. క్రూక్స్ చేసిన పరిశోధనల వల్ల భౌతిక, రసాయన శాస్త్రాలలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి.

క్రూక్స్ తన జీవన గమనంలో ఒక అంతరిక్ష శాస్త్రవేత్తగా, ఉపన్యాసకునిగా వివిధ ప్రాంతాలలో పనిచేశాడు. భౌతిక, రసాయన శాస్త్రాలలో అనేక పరిశోధనలు చేశాడు. తన పరిశోధన ముఖ్య లక్షణము ప్రయోగముల ద్వారా వివిధ భావనలను, వాస్తవాలను కనుగొనుటగా భావించాడు. ఆయన అభిరుచు లయిన అనువర్తిత భౌతిక శాస్త్రము, ఆర్థిక, ప్రాయోగిక సమస్యలు, మానసిక సంబంధమైన పరిశోధనలు, ఆయనను ఉన్నత వ్యక్తిగా నిలిపింది. ఆయన అనేక అవార్డులు, గౌరవాలను పొందాడు. ఆయన జీవితం ఒక అసాధారణ శాస్త్రీయ కృత్యాలలతో మమేకం అయింది. సర్ విలియం క్రూక్స్ లండన్ లో 1832 జూన్ 17 లో జన్మించాడు. 1850 నుండి 1854 మధ్య కాలంలో ఆయన కళాశాలలో సహాయకునిగా పనిచేశాడు. అనతి కాలంలో ఆయన కర్బన రసాయన శాస్త్రంలో కాకుండా ఆయనకు ఇష్టమైన రంగంలో ఆయన గురువు విల్‌హెల్మ్ వోన్ హెూఫ్మాన్ ప్రేరణతో ప్రవేశించాడు. ఆయన పరిశోధనల ఫలితంగా సెలెనియం యొక్క సంయోగ పదార్థములు కనుగొన బడ్డాయి. ఆయన మొదటి పరిశోధనా పత్రాలను 1851 లో ప్రచురించాడు. ఆయన ఆక్స్‌ఫర్డ్ లో రాడ్‌క్లిఫ్ అబ్జర్వేటరీ విభాగంలో 1854 లో, ఛెస్టర్ డియోసియన్ ట్రయినింగ్ కళాశాలలో 1855లో ఉపన్యాసకునిగా పనిచేశాడు. 1859 లో ఆయన కెమికల్ న్యూస్ అనే విజ్ఞానశాస్త్ర పత్రికను ప్రారంభించాడు. అనేక సంవత్సరాలు ఆ పత్రికలో వివిధ మార్పులు చేస్తూ నిర్వహించి అన్ని విజ్ఞాన శాస్త్ర జర్నల్స్ లో అగ్రగామిగా నిలిపాడు.

1861 లో క్రూక్స్ థాలియం అనే క్రొత్త మూలకాన్ని కనుగొన్నాడు. ఈ మూలకం వర్ణపటంలో ఆకుపచ్చని కాంతిని ఉద్గారం చేయుటను గమనించాడు. గ్రీకు భాషలో థల్లోస్ అంటే ఆకుపచ్చని ఉద్గారం అని అర్థము. అలా దానికి థాలియం అని నామకరణం చేశాడు. క్రూక్స్ 1871 లో "%ూవశ్రీవష్ వీవ్షశీంం అఅ జష్త్రవఎఅఝశ్రీ-ాఅఝశ్రీఎ-ంఱఅం%" అనే ప్రామాణిక గ్రంథాన్ని రచించాడు. ప్రముఖ శాస్త్రవేత్తలైన బున్సెన్, కిర్కాఫ్లు ప్రవేశపెట్టిన వర్ణపట విశ్లేషణ పద్ధతిని ఉపయోగించి క్రూక్స్ అత్యంత ఉత్సుకతతో పరిశోధనలు కొన సాగించాడు. థాలియంను వర్ణపట విశ్లేషణ సహాయంతో కనుగొన్నాడు. ఆ నూతన ఆవిష్కరణ ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చి తెచ్చింది. ఆయన 1863 లో రాయల్ సొసైటీకి ఫెలోగా ఎంపికయ్యాడు.

ఆయన క్రూక్స్ నాళంను అభివృద్ధి చేశాడు. తద్వారా ఋణధృవ కిరణాల ఆవిష్కరణ జరిగింది. ఆయన అనేక పరిశోధనా పత్రాలను వర్ణపట శాస్త్రం పై ప్రచురించాడు. అల్ప పీడనం వద్ద వాయువుల గుండా విద్యుత్ ను ప్రవహింపజేయు పరిశోధనలలో ఆయన అతి తక్కువ పీడనం వద్ద వాయువుల గుండా విద్యుత్ ను ప్రవహింపజేసినపుడు ఋణ ధృవం (కాథోడ్) నుండి కొన్ని కిరణాలు ఉద్గారమగుచున్నట్లు కనుగొన్నాడు. వాటికి "ఋణధృవ కిరణాలు" అని పిలిచాడు. యివి ప్రస్తుతం స్వేచ్ఛా ఎలక్ట్రాన్ల ప్రవాహంగా పిలువ బడు తున్నాయి. ప్రస్తుతం ఇవి కాథోడ్ కిరణ నాళాలలో ఉపయోగ పడుతున్నాయి. ఈ ఉదాహరణల నుండి ఆయన భౌతిక దృగ్విషయాలను అధ్యయనం చేయుటకు ఉపయోగపడే ఉత్సర్గ నాళాల తయారీలో ప్రసిద్ధి పొందాడు. 1879 లో ఆయన పదార్థం యొక్క స్థితులలో (ఘన, ద్రవ, వాయు) నాల్గవ స్థితి అయిన ప్లాస్మాను కనుగొనుటలో, ఆ స్థితిని గుర్తించుటలో మొదటి శాస్త్రవేత్తగా నిలచాడు. ఆయన కేంద్రక రేడియో ధార్మికతను అధ్యయనం చేయుటకు ఉపయోగించే పరికరం spinthariscopeను కనుగొన్నాడు. క్రూక్స్ ఋణధృవ కిరణాలు లక్షణాలపై పరిశోధనలు చేశాడు. అవి ఋజుమార్గంలో ప్రయాణిస్తాయని, అవి వస్తువులపై పడినపుడు ప్రతిదీప్తిని కలుగ జేస్తాయని కనుగొన్నాడు. పదార్థంలో నాల్గవ స్థితి అయిన "ప్లాస్మా" స్థితిని ఆయన కనుగొన్నాడు. దానికి "రేడియంట్ మేటర్" అని పిలిచాడు. ఋణ ధృవ కిరణాలు అనేవి కొన్ని కణాల ప్రవాహమని నమ్మాడు. ఆ తర్వాత జె.జె.థామ్సన్ వాటిని కనుగొనడానికి భూమికను ఏర్పరచాడు. కాథోడ్ కిరణాలలో గల కణాలకు ఎలక్ట్రాన్ లుగా గుర్తించాడు. క్రూక్స్ చేసిన పరిశోధనల వల్ల భౌతిక, రసాయన శాస్త్రాలలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. దీని ఫలితంగా పరమాణువులో కొత్త కణాల ఆవిష్కరణకు మార్గం సుగమమైంది. 1880 తర్వాత క్రూక్స్ ప్రైవేటు ప్రయోగ శాలలో తన పరిశోధనలను చేశాడు. 1895 లో విలియం క్రూక్స్ హీలియం నమూనాను గుర్తించాడు. 1903 లో ఆయన తన దృష్టిని రేడియో ధార్మికత దృగ్విషయాలపై నిలిపాడు. యురేనియం-తర్వాత ప్రొటాక్టీనియంగా పిలువ బడుతున్నది. యురేనియాన్ని రేడియో ధార్మిక పరివర్తన ఆధారంగా వేరుచేయ గలిగాడు. ఉత్తేజిత పరివర్తన ఆధారంగా యురేనియం నుండి రేడియో ధార్మిక విఘటనాన్ని గమనించాడు. అదే సమయంలో ఆయన రేడియో ధార్మిక పదార్థం నుండి వెలువడే "p-కణముల"ను కనుగొన్నాడు. ఈ కణాలు జింక్ సల్ఫైడ్ తెరను ప్రభావితం చేయుట గమనించాడు. క్రూక్స్ 1909 లో "డైమండ్స్" అనే చిన్న పుస్తకాన్ని రాశాడు. 1910 లో క్రూక్స్ "ఆర్డర్ ఆఫ్ మెరిట్"ను పొందాడు. ఆయన తన భార్య మరణానంతరం 2 సంవత్సరాల తర్వాత లండన్ లో 4 ఏప్రిల్ 1919 లో మరణించాడు.

## మీరు రక్తం దానం చేయడానికి అర్హులా కాదా..?

రక్త దానం అనేది చాలా ముఖ్యమైన దానం. రక్త దానం చేయడం వలన ఎన్నో ప్రాణాలు నిలబడుతున్నాయి. ఆరోగ్య వంతుడైన ఒక వ్యక్తి శరీరంలో 5 లేక 6 లీటర్ల రక్తం ఉంటుంది. అందులో నుండి 350 మిల్లీ లీటర్ల బ్లడ్ సంవత్సరంలో మూడు , నాలుగు నెలలకు ఒకసారి డొనేట్ చేయడం మంచిదే అని డాక్టర్లు చెబుతున్నారు. రక్త దానం చేయడం వలన ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడవు అని వారు అంటున్నారు. అయితే మీరు దానం చేసేది కేవలం రక్తం మాత్రమే కాదు ఒక మనిషికి ప్రాణం కూడా.

కాగా అందరూ రక్తం దానం చేయడానికి అర్హులు కారు. ఈ మాట ఎందుకు అంటే... కొందరికి వారికే సరిపడా రక్తం శరీరంలో ఉండకపోవచ్చు. అలాంటి వారు రక్త దానం చేయకూడదు. హిమోగ్లోబిన్ 12 కంటే తక్కువ ఉండేవారు రక్త దానం చేయరాదు. అదే విధంగా అధికంగా మద్యం మరియు దూమపానం చేసే వారు సైతం రక్తం దానం చేయకూడదు. పచ్చబొట్టు వేసుకున్న వారు కూడా రక్త దానం చేయరాదు. పచ్చబొట్టు లేదా ట్యూటూ వంటివి వేసుకున్నవారు కనీసం 4 నెలల నుండి 6 నెలల వరకు ఎవరికి రక్త దానం చేయరాదు. యాంటీబయాటిక్స్ వాడేవారు..

అలాగే దీర్ఘకాలిక జబ్బులతో బాధపడేవారు కూడా రక్త దానం చేయరాదు. శరీరంలో ఏవైనా ఇన్ఫెక్షన్లు ఉన్నవారు అలాగే యాంటీ బయాటిక్స్ వాడుతున్న వారు కూడా రక్త దానం చేయకూడదు. ఒక వ్యక్తి శరీరం చాలా బలహీనంగా ఉన్నా..శరీరంలో హిమోగ్లోబిన్ లెవెల్స్ 12 కంటే తక్కువగా ఉన్నా రక్తదానం చేయకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో, రక్త దానం చేస్తే దాతల ఆరోగ్యం దిగజారుతుంది. అందువల్ల, రక్తదానం చేసే ముందు తప్పనిసరిగా హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలి. కామెర్లు లేదా హెపటైటిస్ వంటి వ్యాధు లతో బాధపడుతున్న వారు, క్యాన్సర్ బాధితులు ఉన్నవారు కూడా రక్తదానం చేయరాదు. 18 సంవత్సరాల లోపు వారు అలాగే 65 ఏళ్ల పైబడిన వృద్ధులు కూడా రక్త దానం చేయడం శ్రేయస్కరం కాదు.

## సుబాబులు పంటకు గిట్టుబాటు ధర ఏది?



నందిగామ : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్న సుబాబుల పంటకు కనీస గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామ మండలం హనుమంతపురం గ్రామంలో సుబాబుల్ పంటను ఆమె పరిశీలించారు. సుబాబుల్ పంటకు కనీస గిట్టుబాటు ధర లేదని సుబాబులు పొలంలో నిలబడి నిరసన వ్యక్తం చేస్తూ సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో సుబాబుల్ రైతులకు టన్నుకు 4000 నుండి 4200 మధ్యలో ధర ఉండేదని, కానీ సుబాబుల్ రైతుల మీద దొంగ ప్రేమ ఒలకబోస్తూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర 5000 ఇస్తామని ఆనాటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ రెడ్డితో గాంధీ సెంటర్ లో హామీ ఇప్పించి ఓట్లు వేయించుకున్నారు మరి ఆ హామీ ఇపుడు ఏమైందని ప్రశ్నించారు. ఇవాళ సుబాబుల్ టన్ను ధర 1200 నుండి 1600 లేదని, ఇదేనా రైతన్న మీద వైసిపి ప్రభుత్వం అనుకున్న విశ్వసనీత అని ప్రశ్నించారు. తక్షణమే సుబాబుల్ పంటకు కనీస గిట్టుబాటు ధర 5000 రూపాయలు ఇవ్వాలని, లేని పక్షంలో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## టిడ్కో ఇళ్లు పంపిణీ



శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన 1280 టిడ్కో ఇళ్లను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా ఈనెల 29వ తేదీన లబ్ధిదారులకు అందించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.ఓబులేసు తెలిపారు.టిడ్కో అధికారులతో కలిసి టిడ్కో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేజ్-1లో భాగంగా కేటగిరి ఎ కింద 300 చదరపు అడుగుల్లో నిర్మించిన 480 ఇళ్లను, కేటగిరి బి కింద 365 చదరపు అడుగుల్లో నిర్మించిన 192 ఇళ్లను, కేటగిరి సి కింద 430 చదరపు అడుగుల్లో నిర్మించిన 608 ఇళ్లను అందించనున్నట్టు తెలిపారు. రెండో విడతలో 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో 624 ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు చెప్పారు. టిడ్కో ఇళ్ల కాలనీకి మౌలిక సదుపాయాలు, సిమెంట్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, 24 గంటలు మంచినీటి సరఫరా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వైసిపి నాయకులు సాధు వైకుంఠరావు, చల్లా శ్రీనివాసరావు, టిడ్కో అధికారులు, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సెంటుకూ సాగునీటి కల్పన

పొందూరు: ప్రతి సెంటుకూ సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రాపాక కూడలి సమీపంలోని ఒక కళ్యాణ మండపంలో వైసిపి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్లె శ్రీరాములు నాయుడు జలాశయం (మడ్డువలస) మొదటి దశలో సుమారు 27,500 ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా, రెండో దశ విస్తరణ ద్వారా అదనంగా సుమారు 12,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇందుకు అవసరమైన రూ.26.65 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తూ పరిపాలనాపరమైన ఆమోదం తెలిపిందన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 24వ తేదీన పనులను పున:ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి అంబటి రాంబాబు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ హాజరు కానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మడ్డువలస రెండోదశ విస్తరణ పనుల ద్వారా పొందూరు మండలంలోని తండ్యాం, లక్ష్మిపేట, పొందూరు, రాపాక, వావిలపల్లిపేట, వి.ఆర్.గూడెం, బురిడికంచరాం, ధర్మపురం, కొంచాడ, తోలాపి, పిల్లలవలస, దల్లవలస, కోటిపల్లి గ్రామాలకు ప్రయోజనం కలగనుందని వివరించారు. లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల మండల్లాలోని పలు గ్రామాలు సస్యశ్యామలం కానున్నాయని తెలిపారు. ధర్మపురం డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 12.25 కిలోమీటర్ల మేర 6,400 ఎకరాలకు, అరిణాం అక్కివలస డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 10.70 కిలోమీటర్ల మేర 6,100 ఎకరాలు పూర్తిస్థాయిలో సాగులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌ఇ పొన్నాడ సుధాకర్, జెడ్‌పిటిసి ఎల్.కాంతారావు, కిల్లి నాగేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కె.రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైస్ ఎంపిపి ప్రతినిది వండాన వెంకటరావు, జామి వెంకటరమణమూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు తమ్మినేని కృష్ణకుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిరులిచ్చే చిరుధాన్యాలు

రాయచోటి : మనుషుల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. చిరుధాన్యాల విలువేంటో సమాజానికి ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. కొర్రాల పాయసం, రాగి జావ లాంటి పేర్లు జనాల నాలుకల మీద తిరుగుతున్నాయి. ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటకు సార్ధకత చేకూరుతోంది. గటకే తిన్నామో.. గంజే తాగామో.. అని మాట వరుసకు అంటుంటాం. పేదతిండి అని చెప్పడానికి వాడే ఉపమానం అది. నిజానికది గరీబు తిండి కాదు. నిఖార్సయిన తిండి. నిండైన తిండి. గంభీరమైన తిండి. శ్రీమంతుల తిండి. ఇంకా చెప్పాలంటే-చిరుధాన్యాలకు మించిన పౌష్టికాహారం-ఈ భూమండలం మీదనే లేదు. అందుకే ఒకప్పటి పచ్చజొన్నల గట్క మళ్లీ రారమ్మని పిలుస్తోంది. ఆనాటి రాగిజావ తిరిగి కళ్లముందు కదలాడుతోంది. కనుమరుగైన సామపాశం మళ్లీ సాహెూ అంటోంది. మచ్చుకైనా కనిపించని సజ్జ మలీదలు మిర్రిమిర్రి చూస్తున్నాయి. ఈ తరానికే తెలియని నూనె పోలెలు నున్నగా కవ్విస్తున్నాయి. ప్రాభవం కోల్పోయిన చిరుధాన్యాలు చిరునవ్వులు రువ్వుతున్నాయి. సన్నబియ్యం, బాసుమతి రైస్ తినడమే స్టేటస్ అనుకునే రోజులు పోతున్నాయి. దంపుడు బియ్యం ఎంత రేటున్నా సరే కొంటున్నారు. రాగి అంబలి తాగడానికి క్యూ కడుతున్నారు. ఎండాకాలం సామబియ్యం తింటే చలువ అని జనానికి అర్ధమైంది. చలికాలంకొర్రబువ్వ తినాలని ఇప్పుడిప్పుడే అవగతమవుతోంది. చిరుధాన్యాలసాగుతో రైతు ఇంట సిరులు కురువనున్నాయి. జిల్లాలోని నేలలు కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, సామలు, అరికెలు, ఊదల పంటల సాగుకు అనుకూలం కావడంతో రబీలో 1,520 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో సుమారు 3,500 ఎకరాల్లో సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అతి తక్కువ వర్షపాతం నమోదైనా పంట చేతికొస్తుంది. జిల్లాలో చిరుధాన్యాల సాగుపై అధిక శాతం రైతులు ఆసక్తిని చూపుతున్నారు. ఎకరాకు రూ.10 వేలు పెట్టుబడి పెడితే 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. చిరుధాన్యాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. కిలో రూ.60 నుంచి రూ.70 వరకు ధర పలుకుతుండగా, క్వింటాలుకు రూ.6వేల నుంచి రూ.7 వేల వరకు వస్తుంది. ఎకరాకు



దాదాపు రూ.70 వేలకుపైగా ఆదాయం సమకూరనున్నది. రైతుల్లో అవగాహన పెంచి జిల్లాలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెంచేలా వ్యవసాయ శాఖ కృషి చేస్తున్నది. కొర్రలకు మంచి గిరాకీ ఉండటంతో 20 గుంటల పొలంలో చేశాను. ఇతర పంటల కన్నా చిరుధాన్యాల సాగులో మంచి లాభాలు న్నాయి. పంట కంకి దశకు చేరుకుంటుంది. మార్కెట్‌లో కిలో కొర్రలు రూ.80-90 అడుగుతున్నారు. తక్కువ పెట్టుబడి, శ్రమ కూడా తక్కువగానే ఉంటుంది. పంట దిగుబడి బాగా ఉంటే మంచి లాభాలే వస్తాయి.

జిల్లా వ్యాప్తంగా సుమారు 1520 ఎకరాల్లో పలు రకాల ధాన్యాలుసాగు చేస్తున్నారు. రాగులు, జొన్న, సజ్జలు, కొర్రలు పండిస్తున్నా రు. మార్కెట్‌లో చిరుధాన్యాలకు మంచి డిమాండ్ ఉంది. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం లభిస్తున్నది. ఈ విషయాలపై రైతులకు అవగాహన కల్పించిజిల్లాలో ఈ ధాన్యాల సాగు విస్తీర్ణం 3500 ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. చిరుధాన్యాల సాగుకు పెట్టుబడి తక్కువ. దిగుబడి ఎక్కువగా ఉంటుంది. తృణధాన్యాల సాగు తక్కువ పెట్టుబడితో చేపట్టవచ్చు. తక్కువ నీటి వినియోగంతో ఈ పంటలు పండుతాయి. పంటల సాగులో ఎప్పటికప్పుడూ రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సలహాలు, సూచనలు అందిస్తున్నాం. వరి, మక్కజొన్న, కూరగాయల పంటల కన్నా చిరుధాన్యాల సాగులోనే మంచి దిగుబడులు, లాభాలు పొందవచ్చు.

## ప్రభుత్వ వైఫల్యానికి ఉద్యోగులను బలి చేయడం సమంజసమా?

కలెక్టరేట్ :ప్రభుత్వ వైఫల్యాలకు ఉద్యోగులను బలి చేయడం సమంజసమేనేనని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.రమణారావు, వై.మన్మధరావు ప్రశ్నించారు. సస్పెండ్ చేసిన డిఇఒ, వీరఘట్టం ఎంఇఒ, కెజిబివి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సరిపడా పుస్తకాలు పంపిణీ చేయలేదని, విద్యా సంవత్సరం ముగిసినా విద్యార్థులకు పుస్తకాలు అందని దుస్థితి నెలకొన్న విషయాన్ని కిందిస్థాయి అధికారులు ఉన్నతాధికారు లకు పలుమార్లు తెలిపినా స్పందించలేదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ జిల్లా పర్యటన సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందకపోవడానికి కింది స్థాయి అధికారులను బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. పుస్తకాలు ఇవ్వాల్సింది, జగనన్న కిట్లు, వంటపాత్రలు, టాయిలెట్ల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రవీణ్ ప్రకాష్‌దని, ఆయన చేయాల్సిన పనులు చేయకుండా కింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేయడం ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడమేనని అన్నారు. ఇలాంటి వైఖరిని విడనాడాలని లేనిపక్షంలో ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతుతో పాటు ప్రత్యక్ష ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. తక్షణమే సస్పెండ్ చేసిన అధికారులను, సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఇప్పటికైనా పిల్లలందరికీ సరిపడేలా ముద్రించి విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులు వి ఇందిర పాల్గొన్నారు. డిఇఒ, ఎంఇఒ, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారుల సస్పెన్షన్ లో ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గుమ్మలక్ష్మీపురంలో ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వైఖరి మారాలని, తక్షణ సస్పెన్షన్లు ఎత్తివేయాలని లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు.



నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న డిఇఒ ఎస్‌విడి రమణ, ఎంఇఒ పి.కృష్ణమూర్తి, కెజిబివి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రోజా రమణిల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ మండలంలోని నడుకూరులో అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయ జెఎసి నాయకులు వినతిపత్రం అందజేశారు. తప్పు ఎవరిది... శిక్ష ఎవరికి... సస్పెన్షన్ తక్షణమే రద్దు చేయాలని, నినాదాలు చేశారు. అనంతరం మోకాలుపై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ మండల జెఎసి నాయకులు ఎం.పైడిరాజు, కెటి పోలినాయుడు, జి దుర్గాప్రసాద్, డి.శ్రీనివాసరావు, బి.అప్పలనాయుడు, కె.విజయకుమార్, ఎస్.రమేష్, కె.గోవిందరావు, ఎ.చంద్రమౌళి, వి.అన్నాజీరావు, ఎన్‌వి భాస్కరరావు, సిహెచ్ తిరుపతిరావు ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లాలో పర్యటించిన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ డిఇఒ డాక్టరు ఎస్ డివి రమణను, వీరఘట్టం, సీతమ్మపేట మండలాల విద్యాశాఖ అధికారులను, కెజిబివి ప్రిన్సిపాల్, మరో ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేయడం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే టిడిపి బొబ్బిలి చిరంజీవులు అన్నారు. ప్రభుత్వ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడానికి కొంతమంది అధికారులు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. వెంటనే వారి సస్పెన్షన్ ఎత్తివేయాలని తమ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## విద్యా వ్యవస్థను చులకన చేస్తున్నారు

శ్రీకాకుళం అర్బన్: మునుపెన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ, ఎక్కడికక్కడ అక్రమంగా సస్పెన్షన్లు చేస్తున్న విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి ప్రవీణ్ ప్రకాష్ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫ్యాప్టో చైర్మన్ మజ్జి మదన్‌మోహన్, సెక్రటరీ జనరల్ కె.అప్పలరాజు, పొందూరు అప్పారావు, ఎస్.వి రమణమూర్తి, టి.చలపతిరావు, పి.రామారావు తదితరులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యాశాఖ, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించడం, నిర్ధారణకు రావడం సరైన పద్ధతి కాదని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తుల మధ్య ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేయడం, అక్కడికక్కడ సస్పెన్షన్లు చేసే చర్యల వల్ల విద్యారంగం మెరుగుపడదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను చులకన చేయడం ప్రయివేటు విద్య వైపు ప్రజలు మళ్లడానికి దోహదపడుతుంది గానీ బలోపేతం కాదని తెలిపారు. విధి నిర్వహణలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు అంకితభావంతోనే పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్సు, వర్క్ పుస్తకాలు, యూనిఫారాలు అందజేయడంలో ఉన్న ఇబ్బందులను సరిచేయకుండా చర్యలకు దిగడాన్ని తప్పుపట్టారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు సక్రమంగా చేపట్టకుండా కక్షసాధింపులు, అవమానాలకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అవసరమైతే అన్ని ఉపాధ్యాయ సంఘాలతో కలిపి ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అక్రమంగా చేసిన సస్పెన్షన్లను ఎత్తివేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిం చిన యుటిఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రవీణ్ ప్రకాష్ పర్యటన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కాకుండా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను శిక్షించడానికి ఉన్నట్లు ఉందన్నారు. విద్యా వ్యవస్థలో లోపాలను సరిచేయకుండా అందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



సమావేశంలో యుటిఎఫ్ నాయకులు జి.కోదండరావు. కంచరాన రమేష్, జయరాం, రవీంద్ర, టి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

టి.నరసాపురం:స్పందన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి జివివి.సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల్లో స్పందనలో వచ్చిన ఫిర్యాదులు వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలపై శాఖలవారిగా సమీక్షించినట్లు ఆయన తెలిపారు. విద్యాశాఖ, ఐసిడిఎస్‌లలో నాడు-నేడు పనుల పురోగతిపై, గ్రామ పంచాయతీలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల ప్రగతిపై, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖల పనితీరు, ప్రజల ఆరోగ్యం పట్ల ఆరోగ్య శాఖ చేపడుతున్న చర్యలపై సమీక్షించినట్లు తెలిపారు.

## 'ఆఫ్‌షోర్' పనులు అడ్డగింత



పలాస: మండలంలోని రేగులపాడు వద్ద నిర్మిస్తున్న ఆఫ్‌షోర్ రిజర్వాయఉకు సంబంధించి భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాకే పనులు చేపట్టాలని సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ డిమాండ్ చేశారు. మండలంలోని రేగులపాడు, మెళియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామాల్లో చేపడుతున్న ఆఫ్‌షోర్ నిర్మాణ పనులను సిపిఐ ఆధ్వర్యాన నిర్వాసితులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 21న టెక్కలి సబ్ కలెక్టర్ రిజర్వాయరు నిర్వాసితులతో చీపురుపల్లి లో గ్రామసభ ఏర్పాటు న్యాయం చేస్తామన్న హామీ ఇచ్చారని, ఇప్పటికీ న్యాయం జరగలేదని అన్నారు. 2013 చట్టం కింద నిర్వాసితులకు రావాల్సిన భూ పరిహారం, కుటుంబ, యూత్ ప్యాకేజీలు ఇవ్వాలన్నారు. ఆర్‌ఆర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు, యూత్ నాయకులు బుజ్జి, సోమేష్, చాపర సోమేష్, బద్రి వినోద్‌కుమార్, శివరామ్, నందిగాం మోహనరావు పాల్గొన్నారు.

## దర్గా అభివృద్ధికి కొల్లు రూ.లక్ష విరాళం



కలెక్టరేట్ (కృష్ణా)రంజాన్ పండగ పురస్కరించుకుని స్థానిక ఉల్లింగి పాలెం ఈద్గా దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా దర్గా అభివృద్ధి కోసం రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు ఇలియాస్ షాష, ఖాజా, అబ్దుల్ అజీజ్, అమీర్, ఫిరోజ్, ఖదీర్, అబ్దుల్ అజీమ్, భాజాని, ఆరిఫ్, ఫహీం, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమా పథకాలపై అవగాహన



పొదలకూరు :కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం.సురక్ష బీమా యోజన వంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ జిఎం ఎం.భాస్కర చక్రవర్తి తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పొదలకూరు కెనరా బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో వారు పాల్గొన్నారు. కెనరా బ్యాంక్ జీ.ఎం భాస్కర చక్రవర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, జిల్లాలో ఉన్న హై రిస్క్ ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. పొదలకూరు కెనరా బ్యాంక్ మేనేజర్ నాగనాథ్, నెల్లూరు రీజనల్ ఆఫీస్ సిబ్బంది, పొదలకూరు బ్యాంక్ శాఖ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మతోన్మాదులను ఓడించాలి

శ్రీకాకుళం అర్బన్: దేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తున్న బిజెపి, మతోన్మాద శక్తుల పాలనను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం, సిపిఐలు నాయకులు పిలుపునిచ్చారు.నగరంలో తురాయి చెట్టు వీధి, వైష్ణవీధి, మహిళా మండలి వీధి, తెప్పల వీధుల్లో ప్రచారభేరి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి బిజెపి ప్రజావ్యతిరేక పాలనపై ముద్రించిన పోస్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు టి.తిరుపతిరావు, డోల శంకరరావు మాట్లాడుతూ మోడీ, అమిత్ షా నాయకత్వంలో బిజెపి-ఆరెస్సెస్ కూటమి దేశ ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మరో పక్క ప్రభుత్వ సంస్థలను, సహజ వనరులైన అడవులను, భూములను, విద్యుత్ ప్రాజెక్టులను, గనులను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు.

నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కానికి ప్రజాపోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కె.భాస్కరరావు, బి.లక్ష్మి, ఎస్.శ్రీనివాసులు, బి.సింహాచలం, త్రినాథరావు, రవి పాల్గొన్నారు.



# సర్కారు బడి పిల్లలకు బలవర్ధక ఆహారం

ఆసిఫాబాద్ :సర్కారు బడుల్లోని పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లాలో పౌష్టికాహార లోపంతో పిల్లల్లో ఎదుగుదల తగ్గడమే కాకుండా రక్తహీనత వెంటాడుతోంది. ఈక్రమంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు అదనంగా పోషక విలువలు కలిగిన రాగి జావను అందించే కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతోపాటు విద్యార్థులందరికీ నిత్యం రాగి మాల్ట్, బెల్లంతో తయారు చేసిన జావను అందించడం హర్షణీయమని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. పాఠశాల విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 9 జిల్లాల్లో, తాజాగా రెండో దశలో కుమురం భీం జిల్లాను కలుపుకొని మూడు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే జిల్లాకు నెల రోజులకు సరిపడా రాగి మాల్ట్, బెల్లం నిల్వలు చేరుకోగా జిల్లా కేంద్రం నుంచి మండలాలకు, అక్కడి నుంచి పాఠశాలలకు తరలించారు. శనివారం నుంచి పాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావ పంపిణీ జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటించారు. జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుకొంటున్న విద్యార్థుల్లో రక్తహీనత, ఐరన్, విటమిన్ లోపాలను నివారించే రాగి జావా ఉపయోగకరమైందని విద్యాశాఖ ప్రకటించింది. బలవర్ధకమైన ప్రోటీన్లు, విటమిన్లు తదితర పోషక పదార్థాలు పుష్కలంగా ఈ రాగిజావాల్లో లభిస్తాయని సత్యసాయి ట్రస్టు పేర్కొంది. రోజూ ఉదయం అందించేందుకు నెల రోజులకుగాను 4854 కేజీల రాగి మాల్ట్, 3236 కేజీల బల్లపు పౌడర్ జిల్లాకు చేరింది. జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఈ సరకును ఆయా మండల కేంద్రాలకు పంపించారు. ప్రతీ విద్యార్థికి 10 గ్రాముల రాగి మాల్ట్‌ను, 8 గ్రాముల బెల్లపు పౌడర్‌ను ఉపయోగించి రాగిజావాను పాఠశాలలోనే తయారు చేస్తారు. జావాను



విద్యార్థులకు ఉదయం 11.15 గంటలకు స్వల్ప విరామ సమయంలో గ్లాసుల్లో పోసి అందజేస్తారు. దీన్ని సిద్ధం చేయడానికి వంటవారికి నెలకు రూ.300ల గౌరవ వేతనాన్ని సమకూరుస్తామని జిల్లా పాలనాధికారి ప్రకటించారు. జిల్లాలో విద్యార్థులకు రాగి జావను అందించే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖాదికారి పార్శి అశోక్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా పాలనాధికారి రాహుల్‌రాజ్, సత్యసాయి ట్రస్ట్ బెంగళూరు కార్యదర్శి ఆనంద్ కడాలి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని వివరించారు. కాగజ్‌నగర్ మండల బట్టుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో స్థానిక శాసన సభ్యులు కోనేరు కోనప్ప, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొనగా ప్రారంభిస్తారని ప్రకటించారు. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నల్లబెల్లం.. అక్రమ రవాణాకు రైలు మార్గం

ముథోల్(బాసర) :మహారాష్ట్రలో లభించే నల్లబెల్లాన్ని రోడ్డు మార్గంలో తీసుకెళ్తే పట్టుకుంటున్నారని అక్రమంగా రైళ్లలో తరలిస్తున్నారు. కొంతకాలంగా వ్యాపారులు ఇదే పనిచేస్తూ రూ.లక్షలో సంపాదిస్తున్నారు. రైళ్లలో ఉన్న పోలీసులకు మామ్మూళ్లు ఇచ్చి దర్జాగా తీసుకెళ్తున్నట్లు ఆరోపణలున్నాయి. నల్లబెల్లాన్ని సరఫరా చేసే కొందరు వ్యాపారులు రైలు బోగిలో ఒక దగ్గర నిల్వ చేసి మరోచోట కూర్చొని తీసుకెళ్తున్నారు. ఈ విధంగా కొన్ని రోజులుగా మహారాష్ట్ర నుంచి రవాణా అవుతున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో ఈ వ్యాపారానికి అడ్డూఅదుపూ లేకుండా పోయింది. బాసర మహారాష్ట్ర సరిహద్దులో ఉండటం, రైలు సౌకర్యం అనుకూలంగా ఉండటంతో ఈ వ్యాపారం చేయడానికి కొందరు స్మగ్లర్లు ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. చాలామంది మహారాష్ట్రలో కొనుగోలు చేసి వరంగల్ జిల్లాలోని గిరిజన గ్రామాలకు తరిలించి సారా తయారీకి ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. ఈ విధంగా తీసుకెళ్లి అక్కడ వ్యాపారులకు ఎక్కువ ధరలకు విక్రయించి సోమ్ము చేసుకుంటున్నారు. రహదారి మార్గంలో సరఫరా చేస్తే పట్టుకుంటే శిక్షలు కఠినంగా ఉంటాయి. రైలులో సరఫరా చేస్తే వ్యాపారులు తప్పించుకోవడానికి వీలుంటుందని ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలిసింది. ఈ విషయం రైల్వే అధికారులు, పోలీసులకు తెలిసినా పట్టించుకోవడం లేదని పలువురు వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక పోలీసులకు తెలియకుండా నేరుగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు అధికారులు రైళ్లలో ఆకస్మికంగా తనిఖీ చేయడంతో 15 రోజుల క్రితం బాసర-ధర్మాబాద్ మార్గంలో రైలులో రవాణా చేస్తున్న 50 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టుకున్నారు. అంతకుముందు సికింద్రాబాద్‌లో 250 క్వింటాళ్లు



పట్టుకున్నారు. ఈ విధంగా పట్టుకున్న నల్లబెల్లాన్ని ఆబ్కారీశాఖ అధికారులకు అప్పగించారు. వ్యాపారులు మాత్రం తప్పించుకొని పారిపోయారు. రైళ్లలో నల్లబెల్లం కొన్ని రోజుల నుంచి అక్రమంగా రవాణా అవుతున్న విషయం సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. స్మగ్లర్లు అధికారులను మచ్చిక చేసుకొని మామూళ్లు ఇచ్చి అక్రమంగా తరలించి సోమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. వ్యాపారం చేస్తున్న వారిలోంచి కొందరు రహస్యంగా సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే వారు దాడులు చేసి నల్లబెల్లంను పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి రాత్రి రైళ్లలో సరఫరా చేస్తున్నారని రెండు, మూడు సార్లు సమాచారం రావడంతో పట్టుకొని ఆబ్కారీశాఖ అధికారులకు అప్పగించాం. అప్పటి నుంచి రాత్రుల్లో నిల్చిపోయింది. మధ్యాహ్నం చేస్తున్నారని తెలిసింది. సమాచారం రావడం లేదు. వస్తే తప్పకుండా రైలును ఆపి మరీ తనిఖీ చేసి పట్టుకుంటాం. ప్రతి రోజు మా పోలీసులు రాత్రుల్లో తనిఖీలు చేస్తున్నారు.

# కొత్త రైతులకు అందని పెట్టుబడి సాయం



ఆదిలాబాద్:రైతుబంధు సాయం కొత్త రైతులకు జమ కావడం లేదు. డిసెంబరు 28 నుంచి ఎకరాల వారీగా ప్రభుత్వం పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. వానాకాలం సీజన్ తర్వాత సాగు భూములు కొనుగోలు చేసి పట్టాపాసు పుస్తకాలు పొందిన రైతులకు పెట్టుబడి సాయం అందడం లేదు. కొత్తగా పట్టా పొందిన రైతులు తమ పేర్లు రైతుబంధు పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు ఆధార్‌కార్డు, పట్టాపాసు పుస్తకం, బ్యాంకు ఖాతా నెంబర్ జిరాక్స్ కాపీలు ఇవ్వాలి. డిసెంబరు 20 వరకు పట్టా పొందిన వారికి సాయం జమ అవుతుందని ప్రభుత్వం ప్రకటించింది. అన్నదాతలు తమ వివరాలు మండల వ్యవసాయాధికారులకు ఇచ్చినా.. రైతుబంధు పోర్టల్ తెరుచుకోకపోవడంతో వారి పేర్లు నమోదు చేయలేని పరిస్థితి నెలకొంది. రైతుబంధు సాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పోర్టల్ రూపొందించింది. ఇది సీజన్ వారీగా అప్‌డేట్ అవుతుంది. ప్రతి సీజన్‌లో కొత్తగా పట్టాపాసు పుస్తకాలు పొందిన రైతుల పేర్లు నమోదు చేయాల్సి ఉంటుంది. సాయం అందించే సమయానికి 15 రోజుల మందే ప్రభుత్వం కొత్త రైతుల నమోదుకు అవకాశం ఇచ్చేది. ఈ సీజన్‌లో కూడా డిసెంబర్ 20వ తేదిలోగా పట్టాపాసు పుస్తకం పొందిన రైతులు సాయం పొందడానికి అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం పోర్టల్‌లో నమోదుకు మండల వ్యవసాయాధికారులకు అవకాశం ఇస్తుంది. కానీ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు కొత్తగా యాజమాన్య హక్కులు పొందిన రైతుల నుంచి ఏఈఓలు దరఖాస్తులు తీసుకోవడంతోనే సరిపెడుతున్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్యను వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల వారీగా కొత్తగా పట్టాపాసు పుస్తకాలు పొందిన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నామని, రైతుబంధు పోర్టల్ తెరవగానే నమోదు చేస్తామని అన్నారు.

# 26 ప్రాంతాల్లో విద్యుత్తు వాహన ఛార్జింగ్ కేంద్రాలు

హైదరాబాద్: 'రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు వాహనాలకు పెద్దపీట వేస్తున్నందున పౌరసరఫరాల సంస్థ గోదాములు, పెట్రోలు బంకుల్లో విద్యుత్తు వాహన ఛార్జింగ్ కేంద్రాలతోపాటు సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ అధికారులను ఆదేశించారు.

రానున్న ఆరు నెలల్లో కొన్నింటినైనా సిద్ధం చేయాలని ఆయన సూచించారు. పౌరసరఫరాల శాఖ, సంస్థల విద్యుత్తు బిల్లులను కనిష్ఠ స్థాయికి తేవాలన్నది లక్ష్యమని వెల్లడించారు. విద్యుత్తు ఛార్జింగ్ కేంద్రాలు, సోలార్ విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటుపై టెడ్కో, తెలంగాణ సోలార్ అసోసియేషన్ ప్రతినిధులతో ఇక్కడి పౌరసరఫరాల భవన్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌సింగ్ మాట్లాడుతూ..'సంస్థకున్న మూడు పెట్రోలు బంకులు, 26 గోదాముల్లో ఛార్జింగ్ కేంద్రాలతోపాటు సోలార్ విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలి. అన్ని జిల్లా కార్యాలయాలనూ అందుకు అనువుగా మార్పులు చేయాలి. హైదరాబాద్‌లోని పౌరసరఫరాల కార్యాలయంలో అనుకూలత ఉన్నందున తక్షణం అక్కడ సౌర విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని 3వేల రైస్‌మిల్లులనూ ఇలా సిద్ధం చేసుకుంటే వాటిపై ఆర్థిక భారం



తగ్గుతుంది. ఒక్కో మిల్లు ద్వారా కనీసం 500 కేవీ సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. అక్కడ వినియోగించేది 250 కేవీకి మించదు. మిగులు విద్యుత్తునంతా ప్రభుత్వానికి విక్రయించే వెసులుబాటు ఉంది. వ్యవస్థ ఏర్పాటుకయ్యే వ్యయంలో 70 శాతం సబ్సిడీ లభిస్తుంది. కేవలం 30 శాతమే భరించాల్సి ఉంటుంది. ఆ దిశగా మిల్లర్లను ప్రోత్సహించాలి' అని రవీందర్‌సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ జానయ్య, తెలంగాణ సోలార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్, అధికారులు భాస్కర్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పాపం.. ప్రజలకు శాపం

ఆదిలాబాద్:ఉమ్మడి జిల్లాలో కొంతమంది రెవెన్యూ అధికారుల పనితీరు వివాదాస్పదమవుతోంది. ప్రభుత్వ భూములను రక్షించడం, అసైన్డ్, ఏజెన్సీ భూముల క్రయవిక్రయాల్లో నిబంధనలు పాటించడంలో రెవెన్యూ అధికారుల పాత్ర కీలకమైనది. కొంతమంది డబ్బులకు కక్కుర్తిపడి నిబంధనలకు విరుద్ధమైన పనులను చేస్తుండటం అర్హులైన లబ్ధిదారులకు నష్టం చేకూరుస్తోంది. మరికొందరైతే ఏకంగా స్థిరాస్థి వ్యాపారులకు మేలు చేసేలా రెవెన్యూ దస్త్రాలనే తారుమారు చేసే దందా సాగుతోంది. ఆదిలాబాద్ జిల్లాలో బజార్‌హత్నూర్, బోథ్, ఇచ్చోడ, బేల, తలమడుగు, తాంసి, బేల, మావల, నిర్మల్ జిల్లాలో నిర్మల్, ఖానాపూర్, భైంసా, సోన్, బాసర, మంచిర్యాల జిల్లాలో తాండూర్, బెల్లంపల్లి, మందమర్రి, జైపూర్, నెన్నెల, కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్, జైనూర్, బెజ్జూరు మండలాల్లో ఈ దందా ఎక్కువగా సాగుతోంది. కొంతమంది తహసీల్దార్లు ఇంటి వద్దనే దస్త్రాలను తయారు చేయడం పరిపాటిగా మారింది. అక్రమాలకు పాల్పడుతున్న అధికారుల పని తీరు గొలుసుకట్టుగా కొనసాగుతోంది. దశాబ్దాల కిందటనే కొనుగోలు చేసినట్లు పాత తేదీల్లో సాదాబైనామాలు సృష్టించడం. ఏజెన్సీలో వారసుల ద్వారా పాత తేదీల్లో విక్రయించినట్లు కాగితాలు సృష్టించి కొత్తగా పట్టాదారు పుస్తకాలు పంపిణీకి మార్గం సుగమం చేయడం. అభ్యంతరం చెబితే సరిచేయడం, లేకుంటే అంతా సవ్యంగానే జరిగినట్లుగా చిత్రీకరించడం సర్వేయర్, ఆర్ఐ, తహసీల్దార్‌తో కూడిన బృందంగా దస్త్రాలు తారుమారు చేయడం. అవసరమైతే మాయం చేయడం. ఉన్నతాధికారులు దస్త్రాలు అడిగితే అందుబాటులో లేవని సమాధానం ఇవ్వడం. ఏడాది కిందట ఆదిలాబాద్ రిజిస్టర్



కార్యాలయంలో రాత్రికి రాత్రే జరిగిన 100 అక్రమ రిజిస్ట్రేషన్లపై ఇప్పటిదాకా బాధ్యులను ఉన్నతాధికారులు గుర్తించకపోవడం కిందిస్థాయి సిబ్బందికి ఆదాయవనరుగా మారుతోంది. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కోమటిచేను శివారు పరిధిలో గుమ్మడి పోశం పేరిట సర్వే నెంబరు 136లో 3.10 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు పాసు పుస్తకం ఉంది. ఎనిమిదేళ్ల కిందటనే పోశం చనిపోగా ఆయన వారసులు సాగు చేస్తున్నారు. వారికి తెలియకుండానే రెవెన్యూ అధికారులు మరొకరి పేరిట మార్పు చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పాసుపుస్తకం వారికి రాలేదు. ఇందుకు కారణాలేంటని బాధితులు ఆరాతీస్తే చేను ఇతరుల పేరిట మార్చిన విషయం వెల్లడైంది. అధికారులను సంప్రదిస్తే స్పందించలేదు. పోశం వారసుల ఆధీనంలోనే భూమి ఉండటంతో మరో వ్యక్తి అందులోకి రావడానికి ధైర్యం చేయకపోవడంతో అధికారులు ఆయనకు మరోచోట హద్దురాళ్లు లేని సల్పులవాగు చెరువు పక్కన 3.10 ఎకరాల చూపించారే కానీ 136 సర్వే నెంబరును మాత్రం మార్చలేదు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పాన్‌గల్ : తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి, చిక్కేపల్లి గ్రామాల్లో ఆయన పర్య టించారు. కేతేపల్లిలో రోడ్ల విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్న బాధితులతో సమావేశమైమాట్లాడారు. బాధితులకు డబుల్‌బెడ్రూ ఇల్లు, సొంత జాగాఉంటే మూడు లక్షల నగదు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా భగత్‌సింగ్‌నగర్ కాలనీ సమీపంలో ఉన్న బీసీల ప్లాట్లను పరిశీలించారు. లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్ల పట్టాలిచ్చి ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి మూడు లక్షల రూపాయా లను మంజూ రు చేయిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల విస్తర ణకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంత రం తెల్లరాళ్లపల్లిలో నిర్మించిన క్రీడా ప్రాంగణా న్ని, చిక్కేపల్లిలో సబ్‌స్టేషన్, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలను ప్రారంభించారు. యాదవ కమిటీ హాల్, మత్స్యకార కమిటీహాల్, అంగన్‌వాడీ భవ న నిర్మాణాలకు ఒక్కో భవనానికి అయిదు లక్ష లు చొప్పున నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. చిక్కేపల్లి నుంచి మైలారం వరకు వంతెన నిర్మాణంతో పాటు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.4.50 కోట్ల నిధులు మంజూ రు చేశామన్నారు. కేతేపల్లిలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా జమ్మాపూర్‌కు చెందిన రాచూరి సుజాతకు మంజూరైన చెక్కును బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జ్యోతినందన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు సోమ్‌నాథ్‌నాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వెంకటయ్యనాయుడు, విద్యుత్ శాఖ ఏఈ నాగేంద్రకుమార్, ఏఈ చందన్‌కుమార్‌రెడ్డి, సర్పంచులు అనిత, రేనమ్మ, బాలస్వామి, ఎంపీ టీసీ సభ్యురాలు శ్యామల,తహసీల్దార్ యేసయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తీరని వైద్యుల కొరత.. తప్పని వెత




మంచిర్యాల :ఆరోగ్యశాఖకు సంబంధించి మూడు విభాగాలకు నూతనంగా 30 మందిని నియమించినట్లు తెలుస్తోంది. డీహెచ్(డైరెక్టర్ ఆఫ్ హెల్త్), టీవీవీపీ(తెలంగాణ వైద్య విధాన పరిషత్)కు సంబంధించి జిల్లాకు కేటాయించిన వారందరూ ఇప్పటికే విధుల్లో చేరగా డీఎంఈ(డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్)కి చెందిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి దాదాపు 13 మంది రావాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే చేరినట్లు సమాచారం. ప్రస్తుతం వైద్యుల కొరతతో జీజీహెచ్‌లోని అత్యవసర విభాగానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో వివిధ ప్రత్యేక విభాగాలకు చెందిన నిపుణులు విధులు నిర్వర్తించాల్సి వస్తుంది. ఈ నూతన నియామకాలతోనూ పూర్తిస్థాయిలో కొరత తీరలేదు. ఇది వరకు ఉన్న వైద్యాధికారులు పదిమందికి పైగా ఉన్నత చదువుల కొరకు రిలీవ్ కావడమే ఇందుకు కారణం. జిల్లాకు వచ్చిన వైద్యులు చాలా వరకు తాత్కాలిక పద్ధతి నుంచి శాశ్వత ఉద్యోగులుగా మారారు తప్ప కేంద్రాల్లోని కొరతను పూర్తిస్థాయిలో తీరలేదు. వైద్యుల కొరతతో సతమతమవుతున్న జిల్లాలోని ఆరోగ్యకేంద్రాలకు కొత్తగా 16 మంది రావడంతో ఇబ్బందులు తొలగినట్లు కనిపిస్తున్నా ఇటీవల సర్వీస్ కోటాలో ఇక్కడి పలు ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఆరుగురు వైద్యాధికారులకు పీజీ సీటు లభించి వెళ్లిపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగానే ఉంది. గతేడాది సైతం నలుగురు ఈ కోటాలో పీజీకి అర్హత పొందారు. నియామకమైన ఈ పదహారుమందిలోనూ చాలామంది ఇప్పటికే తాత్కలిక పద్ధతిలో జిల్లాలోని ఆరోగ్యకేంద్రాల్లోనే పనిచేస్తున్నారు. వీరే ఇప్పుడు ప్రస్తుత స్థానాలకు బదులుగా మరొక చోటుకు బదిలీ అయి శాశ్వత వైద్యాధికారులుగా గుర్తింపు పొందారు. గతంలో 34 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఉండగా 16 ఖాళీలు ఉండేవి. ఇటీవల చేపట్టిన నియామకాల్లో పూర్తిస్థాయిలో భర్తీ చేసినా పదిమందికి పైగా పీజీ చేసేందుకు వెళ్లడం, మరో రెండేళ్ల వరకు విధులకు హాజరయ్యే అవకాశం లేక పరిస్థితి మళ్లీమొదటికి వచ్చింది. జిల్లాలో మొత్తం 17 పీహెచ్‌సీలు ఉండగా సగానికి పైగా 24 గంటలు పనిచేసేవే. దీంతో వైద్యులులేక అవస్థలు తప్పడం లేదు. జిల్లాలోని నాలుగు యూపీహెచ్‌సీ (పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)లకు వైద్యుల పోస్టులు మంజూరు కాకపోవడంతో పీహెచ్‌సీలకు కేటాయించిన వైద్యులనే సర్దుబాటు చేయాల్సి వస్తోంది. ఈ కేంద్రాలకు కూడా పూర్తిస్థాయి వైద్యులను అందుబాటులోకి తెస్తే కొంత ఉపశమనం లభిస్తుంది.

## రైతు కోసం

# 'జీవన రేఖ'

అనంతపురం ప్రతినిధి : నిత్యం కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో వ్యసాయంపై ఆధారపడిన రైతన్న జీవితాలు దుర్భరంగా మారాయి. వ్యవసాయం కోసం పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నారు. దీంతో నిరాశ నిస్పృహకు లోనైన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్ధాలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్నదాతల ఆత్మహత్యల ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వాలు ఎక్స్‌గ్రేషియా సైతం ఇస్తున్నాయి. అయితే తాజాగా జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా రుణభారంతో ఇబ్బందులు పడి నిరాశకుగురైన వారుంటే ముందుగానే గుర్తించి వారిలో మనోధైర్యం నింపే కార్యక్రమాన్ని 'జీవన రేఖ' పేరుతో చేపడుతున్నారు. దీనికి కింద ఆర్డీవో స్థాయి అధికారి ఒకరు బాధితులతో మాట్లాడి వారికి ఏ రకంగా ఆదుకోగలమన్నది పరిశీలించి చర్యలు చేపట్టే ప్రయత్నాన్ని ఈ కార్యక్రమం ద్వారా చేపట్టారు. ఆర్డీవో, తహశీల్దార్, ఎంపిడిఒ, ఐకెపి, వ్యవసాయాధికారులు అందరూ కలసి ఆ రైతుకుటుంబం ఆత్మహత్య వైపు వెళ్లకుండా రుణభారం నుంచి ఏ రకంగా బయటపడేయాలన్న దానిపై అవగాహన కల్పించనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నాడు మూడు రైతు కటుంబాలతో అనంతపురం జిల్లా ఉరవకొండ తహశీల్దారు కార్యాలయంలో గుంతకల్లు ఆర్డీవో జె.రవీంద్ర మాట్లాడారు. వారి బాధలు, సమస్యలను విన్నారు. ఆదుకుంటామని భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా బాధిత రైతు కుటుంబాలు వారి బాధలను అధికారుల వదద ఏకరువు పెట్టారు. తన భర్త రామాంజినేయులు గతేడాది జులై 28వ తేదీన అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు ఎకరాలను కౌలుకు సాగు చేసేవాడు. పంట సాగు నిమిత్తం రూ.12 లక్షలు అప్పులయ్యాయి. వాటిని తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు వెంకటేశ్ ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కూతురిని పదవ తరగతికే చదువు మాన్పించేశాం. నేను, నా కూతురు పనికెళ్తేనే కుటుంబం గడుస్తుంది. ప్రభుత్వం నుంచి ఏడు లక్షల రూపాయలు పరిహారం ఇటీవలనే వచ్చింది. వచ్చిన దాంట్లో మూడున్నర లక్షల రూపాయలు బ్యాంకులో అప్పుకు కట్టేశాం. మిగిలిన రెండు లక్షల వరకు చిన్నచిన్న అప్పులు తీర్చాం. ఇంకా తొమ్మిది లక్షల వరకు అప్పు ఉంది. అప్పుల వాళ్లకు అంతా ఇవ్వలేం. కొంత ఇస్తామని వేడుకున్నాం. దీనిపై సిఐ అప్పులిచ్చిన వారిని పిలిపించి మాట్లాడినా వినటం లేదు. మొత్తం అప్పు కట్టాలంటున్నారు. అంతా కట్టే స్తోమత మా వద్ద లేదు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అప్పు చెల్లించే విధంగా చూడాలి అని గంగమ్మ ఆర్డీవోకు విన్నవించింది. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ డీఎస్పీతో మాట్లాడి అప్పులవారు ఇబ్బంది పెట్టకుండా చర్యలు చేపడతామని హామీనిచ్చారు. బతుకుదెరువు కోసం కిరాణ దుకాణం పెట్టుకునే విధంగా స్వయం సహాయక సంఘం ద్వారా కృషి చేస్తామని హామీనిచ్చారు.

# వరికి మొగి పురుగు గండం



కరీంనగర్ :యాసంగి వరిసాగుపై రైతులు పెట్టుకున్న ఆశలు నీరుగారిపోతున్నాయి. మొగి పురుగు (కాండం తొలిచే పురుగు) వరి పైరును ఎదగకుండా చేయడమే కాకుండా వేర్లు కుళ్లి మొక్కలు ఎండిపోయేలా చేస్తోంది. దీంతో ఇప్పటికే వేలాది రూపాయలు వెచ్చించిన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు సూచించిన మందులు చల్లినా, పిచికారి చేసినా ఫలితం లేకుండా పోవడంతో కొందరు రైతులు వరి పైరును తీసేసి మళ్లీ కొత్తగా నాట్లు వేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో ఎకరాపై 12 నుంచి 13 వేల రూపాయల వరకు ఖర్చు చేసి ఉన్నందున మరికొందరు రైతులు కొత్తగా మళ్లీ పెట్టుబడి పెట్టే స్థితి లేక ఉన్న పైరును మందులతో దక్కించుకునే ప్రయత్నిస్తున్నారు. జిల్లాలో యాసంగిలో ఇప్పటికే రైతులు 2,00,478 ఎకరాలలో వరి నాట్లు వేశారు. ఒక్కో ఎకరాపై దుక్కి దున్నిన నాటి నుంచి మొదలుకొని నాట్లు వేసిన తర్వాత చల్లే మందు వరకు సుమారు 12 నుంచి 13 వేల రూపాయలు ఖర్చు చేశారు. మొగి పురుగు ఉధృతితో నాట్లు వేసిన పొలాలు ఎర్రబడి పోయి పిలకలు రావడం లేదు. ఎన్ని క్రిమిసంహారక మందులు పిచికారి చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. డిసెంబరులో నాటు వేసిన పొలాల్లో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నది. వానాకాలంలో మొగి పురుగుల కారణంగా వరిలో తెల్లకంకి ఏర్పడి సగానికి సగం దిగుబడి తగ్గిపోయింది. యాసంగిలో నాట్లు వేసేందుకు ఎక్కువ సమయం లేకపోవడంతో నవంబరు మొదటి వారంలో నార్లు పోసి డిసెంబరులో రైతులు ఎక్కువ మంది నాట్లు వేశారు. నారు దశలో రైతులు పురుగులను గమనించలేదు. ఆ పురుగు నాట్ల తర్వాత ఉధృతి చెంది పైరును నష్టపరుస్తోంది. ప్రభావశీలమైన సింథటిక్ పెరిథ్రయిడ్స్ కూడా పురుగుల ఉధృతిని అరికట్టడం లేదు. వ్యవసాయశాఖ సూచనల మేరకు రైతులు 3జీ, 4జీ గుళికలను ఎకరానికి వెయ్యి నుంచి 1200 రూపాయలు ఖర్చు చేసి పొలాల్లో చల్లారు. మొగి పురుగు చావకపోవడంతో తిరిగి క్లోరో ఫైరిఫాస్, లమ్డా సైలోథ్రిన్ క్రిమిసంహారక మందులను మరో 750 రూపాయలు వెచ్చించి స్ప్రే చేసినా ఫలితం లేకుండా పోతున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. జింక్ లోపం కూడా తోడవడంతో మొగి పురుగు ఉధృతి చెందుతుందని భావించి రైతులు జింక్ మందులు స్ప్రే చేశారు. మొగి పురుగు కారణంగా ఒక్కో ఎకరానికి 3 వేల నుంచి 3500 రూపాయల వరకు ఎరువులు, క్రిమిసంహారక మందులకు వెచ్చించాల్సి వస్తున్నది. దీంతో పలువురు రైతులు దిగుబడి తగ్గిపోతుందేమోనని ఆందోళన చెంది నాట్లు వేసిన పొలాలను చెడగొట్టి మళ్లీ నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు కూడా యాసంగిలో వరి పిలక దశలో మొగి పురుగు(కాండం తొలిచే పురుగు) ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, అందుకోసం సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించడంతో రైతులు ఈ సీజన్‌లో పంట నష్టం తప్పదేమోననే ఆందోళనకు గురవుతున్నారు.

# మెరుగైన వైద్యం మరింత చేరువగా..

ఖమ్మం : ఉమ్మడిజిల్లా ప్రజలకు జిల్లా ఆసుపత్రి లో కార్పొరేట్ స్థాయి వైద్యం మరింత చేరువవనుంది. మెడికల్ కళాశాల ఏర్పాటు నేపథ్యం లోనే జిల్లా సర్వజన ఆస్పత్రికి అన్ని హంగులు సమకూరుతున్నాయి. రోజుకి 2వేల మంది రోగులు, 200 నుంచి 300 వరకు ఇనపేషంట్లు ఉండే ఖమ్మం ఆస్పత్రి రాష్ట్ర వ్యాప్తంగా వైద్యసేవల్లో మంచి గుర్తింపు పొందుతోంది. ఈ నేపథ్యంలో రూ.కోట్ల విలువైన అత్యాధునిక యంత్ర సామగ్రిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సర్కారు అన్ని సౌకర్యాలను సమకూర్చుతుంటే వైద్యులు ఆరోగ్య సిబ్బంది శక్తి వంచన లేకుండా వైద్య పరీక్షలు అందిస్తున్నారు. ఇప్పటికే రూ.7కోట్లతో క్యాథ్ ల్యాబ్ అందుబాటులోకి రాగా.. మోకీలు ఆపరేషన్లు, క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు, రేడియాలజీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో కంటి ఆపరేషన్లకు అవసరమైన ప్యాకో మిషన ఇప్పటి వరకు అందుబాటులో లేకపోయింది. దీంతో కంటి ఆపరేషన్లు రోజుకు 4 నుంచి 5 మాత్రమే జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో జిల్లా జనరల్ ఆస్పత్రికి సర్కారు రూ.24లక్షలతో ప్యాకో మిషనను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో క్యాటరాక్ట్ ఆపరేషన్లు రోజులో కనీసం 20 నుంచి 25 వరకు చేసే ఆస్కారం ఉంటుంది. దీనికి కూడా మంత్రి హరీషరావు ప్రారంభించనున్నారు. జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఇక నుంచి మోకీలు ఆపరేషన్లు కూడా నిర్వహించనున్నారు. ఇప్పటి అడపాదడపా నిర్వహిస్తున్నా ఈ ఆపరేషన కోసం ప్రత్యేకంగా థియేటర్ లేకపోవడంతో వైద్యు లు, సర్జన్లు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రూ.20లక్షలతో ఆధునిక ఆపరేషన థేయేటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనికి అనుసంధానంగా రూ.25లక్షలతో లిఫ్టను కూడా జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. ఈ థియేటర్ అందుబాటులోకి వస్తే మోకీలు ఆపరేషన్లతో పాటు న్యూరో సర్జరీలు కూడా చేయనున్నారు. ఆస్పత్రిలో



రూ.75లక్షలతో రేడియాలజీ సర్వీసెస్ విభాగానికి భవన నిర్మాణం పూర్తి చేసుకుంది. టీఎసఎంఐడీసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేశారు. వీటిలో ఎంఆర్‌ఐ, సీటీ స్కాన, ఎక్స్‌రే ప్లాటు, 2డీ ఎకో ఇలా అన్ని రేడియాలజీ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇది అందుబాటులోకి వస్తే గర్భిణులకు అత్యవసరాలకు వచ్చే రోగులకు వివిధ విభాగాలకు తిరగకుండా ఒకే చోట అన్ని సదుపాయాలు కలగనున్నాయి. ఈ భవనాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీషరావు ఈనెల 24న ప్రారంభించనున్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాలను నిలబెట్టే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో సర్కారు ప్రజలకు మరింత ప్రచారం కల్పించాలన్న లక్ష్యంతో జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఆరు పడకలతో కీమోథెరపీ వార్డును సిద్ధం చేస్తోంది. ఇక్కడ క్యాన్సర్‌కు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షలతో పాటు వ్యాధిగ్రస్తులకు ఉచితంగా చికిత్సలు అందించనున్నారు. ఇప్పటికే ప్యాలియేటివ్ కేర్ వార్డులో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలను అందిస్తున్నారు. అయితే హైదరాబాద్ లాంటి మహానగరాలకు వెళ్లాల్సిన పనిలేకుండా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులతో పాటు కీమోథెరపీని ఇక్కడే నిర్వహించనున్నారు. దీనికోసం ఐసీయూ వార్డును సిద్ధం చేస్తున్నారు. ఫర్నిచర్ ఇతర పరికరాలన్నీ సమకూర్చారు. ఇంకా గామారేడియేషన మిషన రావాల్సి ఉంది.

# తుది దశకు బస్టాండ్ నిర్మాణం



గద్వాల: జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. గతంలో ఉన్న పాత బస్టాండ్‌లో తొమ్మిది ప్లాట్‌ఫాంలు ఉండేవి. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ప్రయాణికుల రద్దీ ఎక్కువైంది. బస్సుల సంఖ్య కూడా పెరిగింది. బస్టాండ్ కూడా శిథిలావస్థకు చేరింది. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని నూతన బస్టాండ్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చొరవ తీసుకున్నారు. ముందుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టాలని అనుకున్నారు. కానీ ప్లాట్‌ఫాంల సంఖ్యను 15కు పెంచ దంతో పాటు ప్రయాణికులు వేచి ఉండేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని, దుకాణాల సంఖ్యను ఆరు నుంచి తొమ్మి దికి పెంచాలని, క్యాంటిన్ వైశాల్యాన్ని విస్తరించాలని నిర్ణయించారు. మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా అంచనా వ్యయాన్ని నాలుగు కోట్ల రూపాయలకు పెంచారు. పనులు చేపట్టేం దుకు పాతబస్టాండ్‌ను కూల్చివేశారు. అప్పటివరకు ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్ ఆవరణలో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో పనులు ప్రారంభమయ్యాయి. 2022 డిసెంబరు చివరి నాటికి కొత్త బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభిం చాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. గడువు పూర్తయినా పనులు ఇంకా పూర్తి కాలేదు. కొత్త బస్టాండ్ ఏర్పాటు కోసం కూల్చి వేసిన పాత బస్టాండ్‌ను 38 ఏళ్ల క్రితం నిర్మించారు. అప్పటివరకు ఉన్న బస్టాండ్ ప్రయాణికుల అవసరాలకు సరిపోక పోవడంతో, అప్పటి ఎమ్మెల్యే డీకే సమరసిం హారెడ్డి చొరవతో కొత్త బస్టాండ్ నిర్మించాలని నిర్ణయిం చారు. బస్టాండ్‌తో పాటు డిపో నిర్మాణానికి 1980 జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి టి.అంజయ్య చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఐదేళ్ల తర్వాత 1985లో అప్పటి ఏపీఎస్ ఆర్టీసీ గోల్కొండ రీజియన్ చైర్మన్ టి.చంద్రశేఖర్ చేతుల మీదుగా అప్పటి ఎమ్మెల్యే ఉప్పల గోపాల్ రెడ్డి సారథ్యంలో కొత్త బస్టాండ్‌తో పాటు, నాలుగు బస్సులతో డిపోను ప్రారంభించారు. కాలక్రమంలో బస్సుల సంఖ్య వంద దాటిపోయింది. డిపో పరిధిలో మార్గాలు, ప్రయాణికుల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. దీనికి తోడు బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతో కొత్త బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన కలెక్టరేట్ భవనం, బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయాన్ని మే నెలలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీ దుగా ప్రారంభోత్సవం నిర్వహించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. అదే సమయంలో కొత్త బస్టాండ్‌ను కూడా సీఎం చేతుల మీదుగా ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే యోచిస్తున్నట్లు సమాచారం. అందుకు అనుగుణంగా ఇటీవల ఆయన బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, నెలలోగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయి. ఫ్లోరింగ్, విద్యుత్ వైరింగ్, దుకాణాలకు షట్టర్లు బిగించే పనులు కొనసాగుతున్నాయి.

# ఐటీ పార్కులో విదేశీ కంపెనీలు

మహబూబ్‌నగర్, : మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి వద్ద వచ్చే నెల ఆరో తేదీన ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు ప్రారంభించనున్న పాలమూరు ఐటీ పార్కులో అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాకు చెందిన ఐటీ కంపెనీలు అదేరోజు తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. దివిటిపల్లి వద్ద నిర్మించిన ఐదంతస్తుల ఐటీ టవర్ ప్రారంభోత్సవ నేపథ్యంలో కలెక్టర్ జి.రవినాయక్‌తో కలిసి మంత్రి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం దివిటిపల్లి వద్ద నూతనంగా నిర్మించిన ఈద్గాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ టవర్ వద్ద మీడియాతో, ఎదిర వద్ద జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. పండుగ వాతావరణంలో ఐటీ టవర్ ప్రారంభిస్తామని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 14 లక్షల మంది వలసలు వెళ్లిన పాలమూరు జిల్లాలో నేడు ఐటీ, ఎనర్జీ పార్కుల ఏర్పాటుతో ఇక్కడే కార్పొరేట్ స్థాయి ఉద్యోగాలను భారీగా స్థానిక యువతకు కల్పించనున్నట్లు చెప్పారు. ఇతర దేశాల్లో



స్థిరపడిన పాలమూరు యువత కూడా ఇక్కడే మంచి వేతనాలు పొందేలా కంపెనీలు వస్తున్నాయన్నారు. పాలమూరుకు చెందిన విదేశాల్లో స్థిరపడిన వారు ఇక్కడ ఐటీ కంపెనీల ఏర్పాటుకు ముందుకొస్తున్నారని తెలిపారు. ఎదిర, దివిటిపల్లి యువతకు వారి విద్యార్హతలకు అనుగుణంగా ఇక్కడి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సీతారామారావు, మునిసిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, టీఎస్‌ఐఐసీ జోనల్ మేనేజర్ రవి, మార్కెట్ చైర్మన్ రహమాన్ పాల్గొన్నారు.

# పచ్చదనం హరీ.. పట్టించుకునే వారేరీ?



వేములవాడ:రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పచ్చదనం పెంపునకు కృషి చేస్తుంటే కొందరు పెరిగిన చెట్లను హరించి వేస్తున్నారు. బైపాస్ రహదారుల వెంబడి రోజుకో చోట ఏపుగా పెరిగిన చెట్లు నరికివేతకు గురవుతున్నాయి. ఇదంతా మున్సిపల్ అధికారుల కళ్ల ముందే జరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. ఇందులో భాగంగా రహదారులను, కూడళ్లను అభివృద్ధి చేసే పనులు కొనసాగుతున్నాయి. వేములవాడ మొదటి, రెండో బైపాస్ రహదారులను అభివృద్ధి చేసి రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టారు. నాలుగేళ్ల క్రితం అటవీశాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో బైపాస్ రహదారుల వెంబడి, నంది కమాన్ నుంచి తిప్పాపూర్ వరకు ఇరువైపులా వివిధ రకాల నీడనిచ్చే మొక్కలు, పూలచెట్లను, డివైడర్ల మధ్య దాదాపు పది వేల మొక్కలను నాటి సంరక్షించారు. అనంతరం ఆ మొక్కల బాధ్యతలను మున్సిపల్ అధికారులకు అప్పగించారు. అవి ఏపుగా పెరిగి రహదారులకు పచ్చదనాన్ని పంచడంతో పాటు ఆకర్షణగా నిలుస్తున్నాయి. అలాంటి పచ్చని చెట్లు రోజు రోజుకు గొడ్డలి వేటుకు గురవుతున్నాయి. బైపాస్ రహదారుల వెంబడి నూతనంగా ఇళ్లు నిర్మాణం చేసుకుంటున్న కొందరు ఇంటి యజమానులు పచ్చని చెట్లను యథేచ్ఛగా నరికేస్తున్నారు. రెండేళ్లుగా వేములవాడలోని బైపాస్ రహదారుల వెంబడి పెద్ద ఎత్తున దుకాణాల సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు జరిగిన ప్రాంతాల్లో క్రమంగా పచ్చదనం కనుమరుగవుతోంది. ముందుగా చెట్ల కొమ్మలను నరికి వేస్తూ కొన్ని రోజుల విరామం అనంతరం రాత్రికి రాత్రి చెట్లను పూర్తిగా తొలగిస్తూ తమ భవనాల ముందు చదును చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు బైపాస్ రహదారికి ఇరువైపులా మొక్కల సంరక్షణపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బైపాస్ రహదారుల వెంబడి భవన నిర్మాణదారులు చెట్లను తొలగిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. చెట్లు తొలగించిన వారిని గుర్తించి జరిమానా విధిస్తాం.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను దీవించండి

## - డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట,: తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి ఓటు ద్వారా మద్దతు తెలిపి దీవించాలని డీసీసీ అధ్యక్షుడు డా క్టర్ వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హాత్‌సే హాత్ జోడోయాత్రలో భాగంగా ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల గ్రామంలో చివరిరోజు ప్రజల తో మమేకమై వరంగల్ డిక్లరే షన్‌ను ప్రజలకు వివరించారు. ఎనిమిదేళ్లుగా ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చని ఎమ్మెల్యే ఇప్పుడు మరో సారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నా రు. పెనిమిళ్ల, పరిసరాల గ్రామాలకు కేఎల్‌ఐ ద్వా రా నీళ్లు అందిస్తామని ఆగమేఘాల మీద శిలా ఫలకం వేసి ఇప్పుడు ఆ ఊస్తే ఎత్తడం లేద న్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెం టనే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ, మ హిళలకు రూ.500లకు సిలిండర్, అర్హులై స్థలం ఉన్న ప్రతీ ఒక్కరికి రూ.ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 5లక్షల వరకు ఉచిత వైద్యం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు విజేందర్‌రెడ్డి, జాల ము త్యాలు, నాగరాజు, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందని, మోసపూరిత బీఆర్ ఎస్ పార్టీని ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ నా గర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా క్టర్ వంశీకృష్ణ



అన్నారు. మండలంలోని వెల్టూరు స్టేజీ వద్ద వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ ప్రభు త్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక మోసాలను ఎండగట్టాలన్నారు. ఉప్పునుంతల మండలం లోని పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నుంచి సుమారు 80 మం ది డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. వీరికి వంశీకృష్ణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, తదితరులున్నారు.

# రోగులు వస్తున్నారు..

# సదుపాయాలు కల్పించండి..



ఖమ్మం :మహబూబాబాద్ జిల్లా ఉప్పెరగూడేనికి చెందిన శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. తల నుదుటి ఎముకలు విరిగి మెదడులోకి చొచ్చుకెళ్లడంతో అచేతన స్థితికి చేరారు. ఖమ్మం ప్రభుత్వ వైద్యులు అతనికి డీకంప్రెసివ్ కానియెక్టమీ ఎవాక్యువేషన్ చికిత్స అందించారు. విరిగిపోయిన ఎముకల స్థానంలో కృత్రిమ ఎముకలు అమర్చారు. శస్త్ర చికిత్స జరిగిన తొమ్మిది రోజుల్లోనే రోగి పూర్తిగా కోలుకొని ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. ఖమ్మం జిల్లా ఆస్పత్రిలోని న్యూరో(నరాల) విభాగానికి రోగులు పోటెత్తుతున్నారు. 2021, జూన్‌లో ప్రారంభమైన ఈ విభాగంలో పలు రకాల నరాల సమస్యలు, ప్రమాద బాధితులకు చికిత్స అందిస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాలతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన వందల మంది రోగులు ఇక్కడ చికిత్స పొందుతున్నారు. అనేక అత్యవసర కేసులకు వైద్యులు పరిష్కారం చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో అన్ని రకాల సదుపాయాలు, పరికరాలు అందుబాటులో లేకపోవడంతో కొన్ని కేసులను హైదరాబాదుకు రిఫర్ చేస్తున్నారు. ఖరీదైన న్యూరో ప్రత్యేక సేవలను ప్రవేశపెట్టినా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు, మానవ వనరులను సమకూరిస్తే అన్ని రకాల కేసులకు ఇక్కడ వైద్యం లభించే అవకాశం ఉంది. ప్రస్తుతం 10 పడకలతో ఐసీయూ అందుబాటులో ఉంది. దీన్ని మరింత విస్తరించాల్సి ఉంది. న్యూరో విభాగాన్ని బ్రెయిన్ క్యాన్సర్, వెన్నుపూస సమస్య, పక్షవాతం, మెదడులో రక్తం గడ్డకట్టడం, ట్యూమర్, సర్వైకల్ వంటి అనేక రకాల జబ్బులతో బాధపడుతున్న వారు సంప్రదిస్తున్నారు. ప్రతి నెలా దాదాపు 30–40 క్లిష్టతర కేసులు నమోదవుతున్నాయి. కానీ ఓపీ, ఐపీ విభాగాల్లో వైద్యుల సంఖ్య తగిన స్థాయిలో లేదు. ప్రస్తుతం ఒప్పంద పద్ధతిలో ఒక్కొక్కరే శస్త్ర చికిత్స నిపుణులు, మత్తు వైద్య నిపుణులు పనిచేస్తున్నారు. అవకాశం ఉన్న మేరకు వైద్యం అందిస్తున్నా అనేక కేసులను రాజధానికి తరలించాల్సిన పరిస్థితి. ముఖ్యంగా శస్త్ర చికిత్స విభాగాన్ని తక్షణం అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. ముఖ్య పరికరాలు లేకపోవడంతో సంబంధిత చికిత్సలు చేయడం సాధ్యం కావటం లేదు.

# సంపన్న రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారు:టీడీపీ




చారకొండ: 2014లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణాను రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిందని, ఎనిమి దేళ్లలో ఎనిమిది వేల మంది రైతుల ఆత్మ హత్యలు ప్రభుత్వ వైఫల్యాలకు పరాకాష్ట అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్జర్వర్ ఐలయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తుంగ మోపతయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మానికి ఐలయ్యయాదవ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు రాములు హాజరై, టీడీపీ జెండాను ఎగురవేశారు. ఈ సం దర్భంగా వారు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిం చారు. అనంతరం వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో చారకొండ, ఉప్పునుంతల మండ లాల టీడీపీ అధ్యక్షులు సందూరి శ్రీనివాసులు గౌడ్, కాశన్న, ప్రధాన కార్యదర్శి ఏలే శ్రీనివాసులు, నాయకులు వెంకటరమణ తదితరులున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**